తెలంగాణ

TELANGANA MUCHATLU

TELTEL/2023/88710

# ముచ్చట్లు

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ | ఆదివారం-29- జూన్ - 2025 | సంపుటి : 3 | సంచిక : 33 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in




# అక్రమ సంబంధం పేరిట అరాచకం

- వివాహేతర సంబంధం ఆరోపణలతో మహిళపై దాడి
- 13 మందిపై కేసు నమోదు
- తాటికాయల గ్రామంలో దారుణ ఘటన
- మహిళను వివస్త్రను,చేసి అరగుండు కొట్టి హింసించిన వైనం
- మహిళా జననాంగంపై జీడీ పోసి అరాచకం
- క్షమించమని వేడుకున్న వదలని వైనం

**హన్మకొండ,(తెలంగాణ ముచ్చట్లు):**

హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని తాటికాయల గ్రామంలో అమానుష ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివాహేతర సంబంధం పెట్టుకున్నారన్న ఆరోపణలతో ఓ వివాహితతో పాటు మరొక వ్యక్తిపై విచక్షణారహితంగా దాడి చేసిన సంఘటన స్థానికంగా తీవ్ర కలకలానికి దారితీసింది. బాధితుల ఫిర్యాదులపై ధర్మసాగర్ పోలీస్స్టేషన్‌లో 13 మందిపై కేసు నమోదు అయ్యింది. నల్లబెల్లి మండలం బొల్లోనిపల్లి గ్రామానికి చెందిన చిక్కుడు నాగరాజు (34, తండ్రి లక్ష్మీనరసు) ఫిర్యాదు మేరకు కేసు నమోదు అయింది. ఫిర్యాదు చేసిన వివరాల ప్రకారం, అదే గ్రామానికి చెందిన చిక్కుడు రాజు (42, తండ్రి: సారయ్య) గత మూడు సంవత్సరాలుగా నాగరాజు భార్యతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నట్టు ఆరోపించారు.

మిగతా 2లో..

# ఎన్ని అడ్డంకులొచ్చిన అభివృద్ధి చేసి తీరుతాం

- తెలంగాణ సమగ్రాభివృద్ధికి మూడు ప్రాంతాలుగా విభజన
- కంచ గచ్చిబౌలి భూములపై న్యాయపోరాటం
- లక్షల మందికి ఉపాధి కల్పిస్తాం
- అభివృద్ధిని అడ్డుకుంటున్న వారిని క్షమించొద్దు
- ఈవీ వాహనాలకు ట్యాక్స్ రద్దు
- పీజేఆర్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి






**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణను కోర్ అర్బన్, సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాలుగా మూడు విభాగాలుగా పరిగణించి సమగ్రాభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వ విశ్లేషణాత్మక ప్రణాళిక సిద్ధమవుతోంది. డిసెంబర్ 9వ తేదీలోపు ఈ దిశగా పూర్తి స్థాయిలో ఒక విజన్ డాక్యుమెంట్ విడుదల చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. గచ్చిబౌలిలో ఆరు లేన్లతో నిర్మించిన దివంగత పి. జనార్ధన్ రెడ్డి ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధిని ప్రాంతాల వారిగా పర్యవేక్షించి ముందుకు నడిపే దిశగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందని తెలిపారు. ఓఆర్ఆర్ లోపలిని కోర్ అర్బన్‌గా, ఓఆర్ఆర్ మరియు రీజినల్ రింగ్ రోడ్ మధ్య ప్రాంతాలను సెమీ అర్బన్‌గా, రీజినల్ రింగ్ రోడ్ అవతల భాగాన్ని గ్రామీణ ప్రాంతంగా గుర్తించి ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయనున్నట్టు వెల్లడించారు.

**భారత్ ఫ్యూచర్ సిటీ ప్రతిపాదన:**

ఓఆర్ఆర్ అవతలి వైపు 30,000 ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని స్థాపించేందుకు ప్రణాళిక రూపొందించామని, దీనిలో క్రీడలు, ఎయ్.ఐ, నాన్‌పొల్యూటింగ్ ఫార్మా రంగాలకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.

మిగతా 2లో..

# చట్టాన్ని ఎవరు చేతుల్లోకి తీసుకోరాదు

## న్యాయమూర్తి క్షమాదేశ్ పాండే

**ధర్మసాగర్, (తెలంగాణ ముచ్చట్లు):**

తాటికాయల గ్రామంలో జరిగిన అమానవీయ ఘటన నేపథ్యంలో శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై, న్యాయ వ్యవస్థపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి క్షమాదేశ్ పాండే మాట్లాడుతూ ..."ఏదైనా వివాదం లేదా సమస్య తలెత్తినప్పుడు, దాన్ని పోలీసుల దృష్టికి తీసుకురావాలి. అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయించాలి.

మిగతా 2లో..



# ఆరోగ్యశాఖలో భారీగా ఉద్యోగాల భర్తీ

**607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్!**

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

ఆరోగ్యశాఖలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నవారికి రేవంత్ సర్కార్ మరో గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్ర ఆరోగ్యశాఖలో మరోసారి భారీగా ఉద్యోగాల భర్తీకి నోటిషికేషన్ జారీ చేసింది.

మిగతా 2లో..



# నిరుద్యోగులతో మాజీ మంత్రి హరీశ్‌రావు భేటీ

- రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా బీఆర్ఎస్ పోరాటం ఆగదు
- విద్యార్థులకు, నిరుద్యోగులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది
- మాజీ మంత్రి హరీశ్‌రావు




**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ భవన్‌లో విద్యార్థులు, నిరుద్యోగులతో మాజీ మంత్రి హరీశ్‌రావు భేటీ అయ్యారు. భేటీ అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి, అశోక్ నగర్ నుంచి, వివిధ జిల్లాల నుంచి నిరుద్యోగ యువత తరలివచ్చి ఛలో సెక్రెటేరియట్ కార్యక్రమానికి మద్దతివ్వాలని కోరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసేదాకా అసెంబ్లీ లోపల, బయట బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. విద్యార్థులకు, నిరుద్యోగులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని హరీశ్‌రావు చెప్పారు. రాష్ట్రపతి ఉత్తర్వులను సవరించి 95 శాతం ఉద్యోగాలు స్థానికులకు వచ్చేలా బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ కృషి చేశారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లక్షా 62 వేల ఉద్యోగాలు ఇచ్చిందని తెలిపారు. మేం ఉద్యోగాలు ఇవ్వలేదని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గోబెల్స్ ప్రచారం చేస్తున్నదని అన్నారు.

మిగతా 2లో..



# దేశాన్ని భారీ సంక్షోభం నుంచి గట్టెక్కించిన మహా మేధావి పీవీ : కేటీఆర్

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

సంస్కరణశీలి, బహుభాషా కోవిదుడు, కవి, ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, నిత్య విద్యార్థి%ా% ఇలా భారతరత్న పీవీ నరసింహారావు గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. భారత ప్రధానిగా ఆర్థిక సంస్కరణలను తెచ్చి దేశాన్ని భారీ సంక్షోభం నుండి గట్టెక్కించిన మహా మేధావి పీవీ నరసింహారావు అని కొనియాడారు. తన సొంత భూమిని ప్రభుత్వానికి అప్పగించి దేశంలో కీలకమైన భూసంస్కరణలను ప్రారంభించిన మహనీయుడు పీవీ అని గుర్తు చేశారు. గురుకుల విద్యాలయాలకు అంకురార్పణ చేసి విద్యారంగానికి ఎనలేని సేవలు చేసిన పీవీ నరసింహారావు శతజయంతి ఉత్సవాలను కేసీఆర్ ప్రభుత్వం ఎంతో ఘనంగా నిర్వహించింది. వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరు పెట్టింది.

మిగతా 2లో..

# కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కమీషన్లకు కక్కుర్తి పడ్డారు

- కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ శాఖని భ్రష్టు పట్టించారు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

పదేళ్ల కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ శాఖని భ్రష్టు పట్టించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్ట్‌లకు మాజీ సీఎం కేసీఆర్ మెయింటనెన్స్ చేయలేదని మండిపడ్డారు. ఇవాళ( శనివారం) జూరాల ప్రాజెక్ట్‌ని మంత్రులు



ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ నేతలు సందర్శించారు. ప్రాజెక్ట్ క్రస్ట్ గేట్లను, 4,8 గేట్స్ ఐరన్ రోప్‌లను పరిశీలించారు. అనంతరం మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కమీషన్లకు కక్కుర్తి పడ్డారని ఆరోపించారు. భారీ వాహనాలను జూరాలపై నడపటం సేఫ్టీ కాదని ఆనాడే అధికారులు నిర్ధారించారని... కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. జూరాల డ్యామ్‌కు అనుసంధానంగా మరో బ్రిడ్జికి రూ. 100 కోట్లు ఇప్పుడే మంజూరు చేస్తున్నామని ప్రకటించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. భారీ వాహనాల వల్ల జూరాల ప్రాజెక్ట్‌కు ప్రమాదం ఉందని తెలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరపున రూ. 100 కోట్లు మరో బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడిరచారు.

మిగతా 2లో..

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# అక్రమ సంబంధం పేరిట అరాచకం

(మొదటి పేజీ తరువాయి)

దాదాపు మూడు నెలల క్రితం తన భార్య తల్లి ఇంటికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్లి పోయినట్లు తెలిపారు.

జూన్ 22న, రాజు భార్య గంగ,ఆమె బంధువులు కలిసి నాగరాజు భార్యను మరియు చిక్కుడు రాజును నల్లబెల్లి మండలం లోని కన్నారావుపేట నుంచి బలవంతంగా తీసుకెళ్లి, ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామంలో గంగ తల్లి ఇంటికి తరలించారు. అక్కడ ఇద్దరిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడి, బలవంతంగా ఇద్దరికీ అరగుండు గీసి, వీడియోలు తీశారు.అంతేకాకుండా ఆ మహిళను వివస్త్రను చేసి,జననాంగంపై జీడీ పోసి అరాచకం సృష్టించారు.

అంతేకాకుండా ఆ మహిళ ముక్కుని సైతం కోసేందుకు ప్రయత్నించారు.బాధితురాలి ఫోన్‌ను లాక్కొని వీడియోలను తీసి నాగరాజు తమ్ముడు చిక్కుడు బద్రితో పాటు ఇతర బంధువులకు పంపినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు.





ఇటీవలే వెలుగులోకి వచ్చిన మరింత వివరాల ప్రకారం, బాధిత మహిళపై తీవ్రంగా హింసించారని, ఆమె 'క్షమించండి' అంటూ వేడుకున్నప్పటికీ దాడి కొనసాగినట్టు సమాచారం. మహిళా సంఘాలు, మానవ హక్కుల సంఘాలు ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేశాయి.

బాధితురాలికి వైద్యసహాయం అందించేందుకు చర్యలు తీసుకున్నామని పోలీసులు తెలిపారు. బాధితుల ఫిర్యాదులపై ధర్మసాగర్ పోలీసులు 13 మందిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు.

# ఎన్ని అడ్డంకులొచ్చిన అభివృద్ధి చేసి తీరుతాం



(మొదటి పేజీ తరువాయి)

ఇందులో 15,000 ఎకరాల్లో పార్కులు, మిగిలిన భాగంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేపడతామని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు మిగతా మెట్రో నగరాల నుండి పాఠాలు ఢిల్లీ వాయు కాలుష్యం, బెంగుళూరు ట్రాఫిక్, చెన్నై వర్షాల్లో తడిసి పోతున్న వాస్తవాల నుండి పాఠాలు నేర్చుకోవలసిన అవసరముందని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వ చర్యలు సాగుతున్నాయని వివరించారు.

**పర్యావరణ పరిరక్షణపై చర్యలు**

ఎలక్ట్రిక్ వాహనాలపై పన్నులను రద్దు చేయడం, 3 వేల డీజిల్ ఆర్టీసీ బస్సుల స్థానంలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెట్టే ప్రయత్నం, నాలాలు, చెరువులపై ఆక్రమణలను తొలగించే చర్యలు తీసుకోవడం వంటి చర్యలు కాలుష్యాన్ని తగ్గించడమే లక్ష్యంగా చేపడుతున్నట్టు తెలిపారు.

**రియల్ హీరో నాగార్జున**

బతుకమ్మకుంటలో 6 ఎకరాల చెరువును కాపాడినట్టు వెల్లడిస్తూ, నటుడు నాగార్జున ఎన్‌కన్వెన్షన్ కూల్చివేత సందర్భంలో ప్రభుత్వం చెరువును అభివృద్ధి చేయాలని కోరినప్పుడు తన రెండు ఎకరాల స్థలాన్ని ప్రభుత్వానికి అప్పగించారని గుర్తు చేశారు.

**పీజేఆర్ సేవలకు నివాళి**

హైదరాబాద్ ప్రజలకు నీటి పంపక వ్యవస్థ ఏర్పాటులో పీజేఆర్ పోరాటాలు ప్రముఖంగా గుర్తుండిపోతాయని తెలిపారు. వారి సేవలకు గుర్తుగా నూతనంగా ప్రారంభించిన ఫ్లైఓవర్‌ను 'పీజేఆర్ ఫ్లైఓవర్' గా నామకరణం చేసినట్టు ప్రకటించారు. త్వరలోనే ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు.

**ఉపాధి, పెట్టుబడుల అంశం**

హైదరాబాద్ కేంద్రంగా గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో 85 సంస్థలు పని చేస్తున్నాయని, ఇప్పటివరకు 2.8 లక్షల కోట్ల విదేశీ పెట్టుబడులు ఆకర్షించామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

**రాజకీయాలకన్నా అభివృద్ధే ప్రాధాన్యం**

2028 వరకు రాజకీయాల్ని పక్కనపెట్టి అభివృద్ధికే కట్టుబడి పనిచేస్తామని స్పష్టం చేశారు. ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని, రూపొందించిన ప్రణాళికలను సమాజానికి చేరవేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, జీహెచ్‌ఎంసీ మేయర్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. పీజేఆర్ కుమార్తె విజయారెడ్డి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# చట్టాన్ని ఎవరు చేతుల్లోకి తీసుకోరాదు

(మొదటి పేజీ తరువాయి)

కానీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవ్వరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోరాదు. ఇది నేరానికి మార్గం వేసేలా మారుతుంది. చట్టం పట్ల గౌరవం ఉండాలి,'' అని ఆమె హితవు పలికారు. తాటికాయలలో ఇటీవల చోటుచేసుకున్న ఘటన సమాజం తలదించుకునేలా చేసిందని, ఇటువంటి చర్యలు మానవత్వానికి మచ్చ తెచ్చేవని వ్యాఖ్యానించారు.



వివాదాలు, సమస్యలు ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా పరిష్కరించుకోవచ్చని, ముఖ్యంగా గ్రామస్థులు సహకారంతో పరిష్కార మార్గాలు వెతకాలని సూచించారు. బాధితులకు న్యాయ సహాయం అందించేందుకు న్యాయ సేవా సంస్థ సిద్ధంగా ఉందని ఆమె పేర్కొన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి స్వాతి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## దేశాన్ని భారీ సంక్షోభం నుంచి గట్టెక్కించిన మహా మేధావి పీవీ : కేటీఆర్




(మొదటి పేజీ తరువాయి)

నెక్లెస్ రోడ్‌కి పీవీ మార్గ్ అని పేరు పెట్టడమే కాకుండా.. పీవీ ఎత్తయిన విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. పీవీ నరసింహారావుకి భారతరత్న ఇవ్వాలని కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి తీర్మానం పంపింది. పీవీ తనయ సురభి వాణీదేవికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించింది. నవ భారత నిర్మాత పీవీ మన తెలంగాణ గడ్డపై పుట్టడం మనందరికీ గర్వకారణం. నేడు పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఎన్ని దాడులు చేసినా పాకిస్థాన్ బుద్ధి మారదు

ఎన్ని దాడులు చేసినా, ఎంత నష్టం వాటిల్లినా పాకిస్థాన్ తన బుద్ధిని మాత్రం మార్చుకోవడం లేదు. భారత్‌పై విషం కక్కడాన్ని మానుకోదు. ఉగ్రవాదం విషయంలో భారత్ చేతిలో చావుదెబ్బ తిన్నప్పటికీ పాక్ తన తీరును మార్చుకోవడం లేదు. ఉగ్రవాదాన్ని పెంచి పోషించడంలో వెనకడుగు వేయడం లేదు. ఆపరేషన్ సిందూర్ లో దెబ్బతిన్న టెర్రరిస్ట్ లాంఛ్ ప్యాడ్స్‌ను పాకిస్థాన్ మళ్లీ తిరిగి నిర్మిస్తున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ ప్రతికారం తీర్చుకుంది. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలు, ట్రైనింగ్ క్యాంపులను బాంబులు, మిసైళ్లతో నాశనం చేసింది. భారత్ దాడి వల్ల పాక్, పీఓకేలోని ఉగ్ర స్థావరాలు, టెర్రరిస్ట్ లాంఛ్ ప్యాడ్స్ దారుణంగా దెబ్బతిన్నాయి. దాదాపుగా తుడిచిపెట్టుకుపోయాయి. ఇంత జరిగినా పాక్ బుద్ధి తెచ్చుకోలేదు. భారత్ దాడిలో దెబ్బతిన్న ఉగ్రస్థావరాలను పాక్ తిరిగి నిర్మిస్తోందని భారత్ నిఘా వర్గాలకు సమాచారం అందినట్టు తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్ దాడుల సమయంలో ధ్వంసమైన టెర్రరిస్ట్ లాంఛ్‌ప్యాడ్స్, శిక్షణా శిబిరాలను పాక్ పునర్నిర్మిస్తున్నట్టు కేంద్ర ఇంటెలిజెన్స్ వర్గాలు పసిగట్టాయి. పాకిస్థాన్ సైన్యం, ఆ దేశ గూఢచార సంస్థ ఐఎస్ఐ కలిసి ఉగ్రవాద ట్రైనింగ్ క్యాంపులను, పీఓకేలో ఉగ్రవాదుల కోసం మౌలిక సదుపాయాలను నిర్మిస్తున్నట్టు సమాచారం. నియంత్రణ రేఖ వెంబడి ఉన్న దట్టమైన అడవుల్లో భారత రాడార్, ఉపగ్రహాలు గుర్తించలేని విధంగా హైటెక్ ఉగ్ర శిబిరాలను పాక్ నిర్మిస్తోందట. ఈ సమాచారంతో కేంద్ర నిఘా వర్గాలు అప్రమత్తమయ్యాయి.





# ఆరోగ్యశాఖలో భారీగా ఉద్యోగాల భర్తీ


(మొదటి పేజీ తరువాయి)

రెండ్రోజుల క్రితమే డెంటల్ అసిస్టెంట్ సర్జన్, స్పీచ్ థెరపిస్ట్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిన మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు తాజాగా మరో 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది ఈమేరకు జూన్ 10 నుంచి దరఖాస్తులకు ఆహ్వానం పలకనుంది. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో గడిచిన 17 నెలల్లో 8 వేలకుపైగా పోస్టులను భర్తీ చేసినట్లు మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు తెలిపింది. తాజాగా మరో 2322 నర్సింగ్ ఆఫీసర్లు, 732 ఫార్మసిస్ట్, 1284 ల్యాబ్ టెక్నీషియన్, 1931 మల్టి పర్పస్ ఫీమెల్ హెల్త్ అసిస్టెంట్ పోస్టులకు భర్తీ ప్రక్రియ కొనసాగుతున్నట్టు తెలిపింది. అయితే ఇప్పటికే ఆయా పోస్టులకు సంబంధించిన ఫలితాలు విడుదల కాగా మెరిట్ జాబితాలు సిద్ధం చేస్తున్నారు అధికారులు.

# నిరుద్యోగులతో మాజీ మంత్రి హరీశ్‌రావు భేటీ

(మొదటి పేజీ తరువాయి)

తాము గట్టిగా ప్రశ్నిస్తేనే రేవంత్ రెడ్డి అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ విడుదల చేశారని చెప్పారు. నాడు జాబ్ క్యాలెండర్ ప్రకటించిన ప్రభుత్వం వెంటనే సభలో చర్చ పెట్టకుండా వాయిదా వేసుకుని పారిపోయిందని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. జాబ్ క్యాలెండర్‌లో చెప్పిన విధంగా నోటిఫికేషన్‌లు ఇవ్వలేదని విమర్శించారు. ఎస్పీడీసీఎల్, ఫారెస్ట్, గ్రూప్స్, డీఎస్సీ, పోలీస్ ఇలా అన్ని శాఖల్లో పోస్టులు భర్తీ చేస్తామని జాబ్ క్యాలెండర్‌లో చెప్పారని ఆయన గుర్తుచేశారు. కానీ ఇంతవరకు ఒక్క నోటిఫికేషన్ కూడా రాలేదని, ఇది దగా క్యాలెండర్ అని మండిపడ్డారు. మెగా డీఎస్సీ దగా డీఎస్సీ అయ్యిందని హరీశ్‌రావు విమర్శించారు. నెలల తరబడి విద్యార్థులు, నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తున్నారని, 20 నెలలు కావొస్తున్నా రేవంత్ సర్కారు జాబ్ నోటిఫికేషన్‌లు ఇవ్వలేదని అన్నారు. రేవంత్ సర్కారు తీరు ఏరు దాటేదాక ఓడ మల్లన్న, ఏరు దాటినంక బోడి మల్లన్న అన్న తీరుగా ఉందని ఎద్దేవా చేశారు.



20 నెలల్లో రేవంత్ ఇచ్చిన ఉద్యోగాలు 12 వేలు కూడా దాటలేదన్నారు. రేవంత్ రెడ్డి యువతను దారుణంగా మోసం చేసిందని ఆరోపించారు. తాము పదేళ్లలో ఏడాదికి సగటున 16 వేల ఉద్యోగాల చొప్పున ఇచ్చామని, రేవంత్ సర్కారు రెండేళ్లుగా మా సగటులో సగం కూడా ఇవ్వలేదని హరీశ్‌రావు అన్నారు. రేవంత్ నోటిఫికేషన్‌లు ఇవ్వచేతగాక అబద్ధాలు మాట్లాడుతున్నడని విమర్శించారు. ప్రియాంకా గాంధీ సరూర్ నగర్ స్టేడియంలో మీటింగ్ పెట్టి యూత్ డిక్లరేషన్ చేశారని, ఇందిరాగాంధీ మనవరాలుగా మాటిస్తున్నానని చెప్పారని, ఇప్పుడు ప్రియాంకా గాంధీ ఎక్కడున్నారని ప్రశ్నించారు.

# కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కమీషన్లకు కక్కుర్తి పడ్డారు

(మొదటి పేజీ తరువాయి)

పదేళ్ల పాటు కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉండి ప్రాజెక్ట్‌లను పట్టించుకోకపోవడంతోనే దెబ్బతింటున్నాయని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో పూడికతీత పనులు కూడా చేపట్టలేదని ధ్వజమెత్తారు. జూరాల ప్రాజెక్ట్ పూడికతీత పనులు వెంటనే చేపడతామని స్పష్టం చేశారు. రూ.300 కోట్లతో రెండవ గ్యాంటి క్రెన్ మంజూరు చేస్తున్నామని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. 4 టీఎంసీల నీటిని ర్యాలంపాడు రిజర్వాయర్‌లో నింపేలా పనులు చేపడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మల్లమ్మకుంట రిజర్వాయర్ పనులను కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 90శాతం పూర్తయినా నెట్టెంపాడు పనులను కూడా కేసీఆర్ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వంలో నెట్టెంపాడుకి రూ.2,753 కోట్లు మంజూరు చేశామని గుర్తుచేశారు. డిసెంబర్ నాటికి వందశాతం పనులు చేసి నెట్టెంపాడు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. మక్తల్‌లో పెండిరగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. ఇరిగేషన్ శాఖలో 1100 మంది ఇంజనీర్లను నియమించామని ప్రకటించారు. ప్రతిపక్షాలు సాగు, నీటి ప్రాజెక్ట్‌లపై తప్పుడు ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. ఇరిగేషన్ శాఖ అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# ఛార్జీల పెంపుపై కేంద్రమంత్రి క్లారిటీ

**`రైల్వే ప్రయాణికులకు స్వల్ప ఊరట**

రైల్వే ప్రయాణికులకు కేంద్రం ఊరటనిచ్చే వార్త చెప్పింది. దేశంలో రైల్వే ఛార్జీలను స్వల్పంగా పెంచబోతున్నట్టు ఇటీవలే రైల్వేశాఖ నిర్ణయం తీసుకుందంటూ వచ్చిన వార్తల నేపథ్యంలో దీనిపై కేంద్ర రైల్వే సహాయ మంత్రి వి.సోమన్న స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైల్వే ప్రయాణికులపై ప్రభావం పడకుండా దశలవారీగా టికెట్ ధరలను పెంచే యోచనలో ప్రభుత్వం ఉన్నట్టు తెలిపారు. ఒక్కసారిగా ఛార్జీల పెరుగుదల ఉండకపోవచ్చని.. క్రమంగా క్రమంగా ఈ ఛార్జీలను పెంచే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఈ విషయంపై ఇంకా చర్చ జరుగుతోందని, టికెట్ ధరలను దశలవారీగానే పెంచేందుకు రైల్వేశాఖ నిర్ణయం తీసుకున్నట్టు ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా చెన్నైకి గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు ప్రతిపాదన నేపథ్యంలో పరందూర్‌లో రైల్వే స్టేషన్ నిర్మాణం చేపట్టే అంశంపై ఆయన స్పందించారు. ఈ విషయంపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని.. దీనిపై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నట్టు మంత్రి సోమన్న తెలిపారు. భారతీయ రైల్వే శాఖ రైలు టికెట్ ఛార్జీలను స్వల్పంగా పెంచాలని నిర్ణయించినట్లు.. ఈ కొత్త ఛార్జీలు వచ్చే నెల 1వ తేదీ నుంచి అమలులోకి రానున్నట్టు ఇటీవల కొన్ని నేవికలు తెలిపాయి. అయితే ఛార్జీల



పెరుగుదల నాన్‌ఏసి మెయిల్, ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌ల టికెట్ ధర కిలోమీటరుకు 1 పైసా, ఎసి క్లాస్ టికెట్ ధర కిలోమీటరుకు 2 పైసలు పెరగనున్నట్లు తెలుస్తోంది. ఈ కొత్త ఛార్జీలు వచ్చే నెల 1వ తేదీ నుంచి అమలులోకి రానున్నట్టు ఇటీవల కొన్ని నేవికలు తెలిపాయి. అయితే, సెకండ్ క్లాస్ బోగీలలో 500 కిలోమీటర్ల వరకు ధరలు ఎలాంటి ఛార్జీల పెరుగదల ఉండకపోవచ్చని తెలుస్తోంది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక


# ముఖ్యమంత్రిని కలిసిన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



- నియోజకవర్గ అభివృద్ధి పనుల పై చర్చ
- సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి

వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:

వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి అంశంపై శనివారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుమూల రేవంత్ రెడ్డి ని ప్రత్యేకంగా కలిశారు. వనపర్తి నియోజకవర్గం లో చేపట్టిన పలు అభివృద్ధి పనుల గురించి వారు ప్రత్యేకంగా చర్చించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయిన పలు అంశాలపై ఆయన సానుకూలంగా స్పందించారని వనపర్తినే అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోయేందుకు తాను పూర్తిస్థాయిలో సహజ సహకార అందిస్తానని ముఖ్యమంత్రి పేర్కొన్నట్టు ఎమ్మెల్యే తెలిపారు.

# "మట్టిలో చేతులు - హృదయంలో దేశం".. నినాదంతో మొక్కల నాటే కార్యక్రమం




- ముహమ్మద్ ముజాహిద్

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:



సీఐఓ అనే పిల్లల సంస్థ దేశవ్యాప్తంగా నెలరోజులపాటు మొక్కలు నాటే ఉద్యమాన్ని చేపట్టనుంది చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ (సీఐఓ) వారు జూన్ 25 నుండి ప్రారంభించనున్న దేశవ్యాప్తంగా నెల రోజులపాటు జరగబోయే వృక్షార్చన ఉద్యమానికి సంబంధించిన 'లోగో'ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జమాతే ఇస్లామీ హింద్ కేంద్ర కార్యాలయం లో ఒక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అనేక మంది పిల్లలు మరియు మహిళలు పాల్గొన్నారు. ఈ ఉద్యమం ద్వారా జమాతే ఇస్లామీ హింద్ దేశమంతటా పదిలక్షల మొక్కలను నాటే లక్ష్యాన్ని పెట్టుకుంది. విడుదల చేసిన లోగోకు నినాదంగా "మట్టిలో చేతులు - హృదయంలో దేశం" అనే మాటలు ఉన్నాయి. ఈ నినాదం ద్వారా దేశమంతటా పచ్చదనాన్ని పెంపొందించేందుకు మరియు పర్యావరణ కాలుష్యానికి వ్యతిరేకంగా ప్రజలకు సందేశం ఇవ్వడమే లక్ష్యం.

ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జమాతే ఇస్లామీ హింద్ ఉపఅమీర్ అయిన ఎస్. అమీన్ ఉల్ హసన్ గారు ఈ లోగోను విడుదల చేశారు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.

**పిల్లలతో మాట్లాడుతూ ఆయన అన్నారు:**

"భవిష్యత్తు తరం అయిన మీరు, పిల్లలు, మరిన్ని మొక్కలు నాటి మంచి భవిష్యత్తును నిర్మించాలి. పర్యావరణ కాలుష్యం భయంకరంగా పెరుగుతోంది, మన సమాజం శుభ్రమైనదిగా ఉండాలంటే మొక్కలు నాటడం తప్పనిసరి. వృక్షార్చన ద్వారా మనం పర్యావరణాన్ని రక్షించవచ్చు."

ఈ సందర్భంగా సీఐఓ సెక్రటరీ శ్రీ సయ్యద్ తన్వీర్ అహ్మద్ గారు పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ వృక్షాల ప్రాముఖ్యతను వివరించారు.

"వృక్షాలు మనిషికి అనేక విధాలుగా ఉపయోగపడతాయి - ఆహారం, ఆక్సిజన్, మరియు ప్రకృతి సౌందర్యం అందించడమే కాదు, జీవితం ఉల్లాసంగా మారుతుంది," అని ఆయన చెప్పారు.

వృక్షార్చన ఉద్యమ లక్ష్యాలను వివరిస్తూ ఆయన అన్నారు:

"పిల్లల్లో వృక్షాల పట్ల ప్రేమను పెంచడం, వాళ్లను మొక్కలు నాటే కార్యక్రమాలవైపు ప్రోత్సహించడమే ఈ ఉద్యమ ఉద్దేశ్యం. ఈ ఉద్యమం ద్వారా దేశమంతటా పదిలక్షల మొక్కలను నాటాలన్నది జమాతే ఇస్లామీ హింద్ లక్ష్యం."

గమనించదగిన విషయం ఏమంటే, చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ (సీఐఓ) అనే సంస్థ 5 నుండి 10 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలలో ధార్మిక శిక్షణతో పాటు సమాజ పట్ల అవగాహనను కలిగించడానికి కృషి చేస్తోంది. ఈ ఉద్యమం ద్వారానే పర్యావరణ కాలుష్యంపై ప్రజల్లో అవగాహన కలిగించడమే కాకుండా, సామాజిక బాధ్యతను నూరిపోస్తుంది.

ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామీ హింద్ నాయకత్వం వహించిన ప్రముఖుల తో పాటు అనేక మంది మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

# ఘనంగా చిన్నాన్న జన్మదిన వేడుకలు



వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:

వనపర్తి పట్టణం లో డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి జన్మదిన సందర్భంగా పట్టణంలోని ప్రధాన కూడలి అయిన రాజీవ్ చౌక్ లోజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్ ,పండ్లు పంపిణీ చేశారు. డా. జిల్లెల చిన్నా రెడ్డి ఇలాంటీ పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

నాయకులు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలు పైబడి ఒకే ఒక పార్టీని నమ్ముకొని ప్రజాసేవ చేస్తున్న నాయకుడు చిన్నారెడ్డి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో విద్యార్థి దశ నుంచి, యూత్ కాంగ్రెస్ లో చురుకుగా పని చేయడంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వనపర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి గౌరవించారు అని అన్నారు.తెలంగాణ మలిదశ ఉద్యమం

టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం కన్నా ముందే ఉద్యమం చేపట్టి ఆనాడు 41 మంది కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లను వనపర్తి పాలిటెక్నిక్ గ్రౌండ్లో సభ పెట్టి తెలంగాణ రాష్ట్రం కావాలని ఎమ్మెల్యేలతో సంతకాలు పెట్టించి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ కి వినతిపత్రం ఇచ్చిన తెలంగాణ ఉద్యమకారుడు చిన్నాన్న అని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అసెంబ్లీలో తెలంగాణ గలాన్ని ధైర్యంగా వినిపించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో పనిచేయడంతో కాంగ్రెస్ అధిష్టానం ఎఐసిసి కార్యదర్శిగా నియమించి గౌరవించిందని అన్నారు.

ప్రజాసేవలో అవినీతికి తావు ఇవ్వకుండా క్రమశిక్షణతో టీపీసీసీ లో కూడా ఉన్నతమైన పదవులు ఇచ్చి గౌరవించిందని అన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిర్వహించిన ఎన్నికలలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు చిన్నాన్న అని ఉద్యమకారులను గెలిపించుకోవాలని ఉద్దేశంతో వనపర్తి ప్రజలు చిన్నారెడ్డి ని గెలిపించారని అన్నారు. అనివార్య కారణాలతో 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తి కాంగ్రెస్ పార్టీ టికెట్ చిన్నారెడ్డి కి ఇచ్చి వాపస్ తీసుకున్న కాంగ్రెస్ పార్టీ గాని పార్టీ నాయకులపై గాని విమర్శించకుండా పార్టీ అధిష్టానం నిర్ణయం నాకు లక్ష్మణ రేఖతో సమానమని భావించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం జోరుగా ప్రచారం చేసి గెలిపించిన నికార్సైన కాంగ్రెస్ నాయకుడు చిన్నాన్న అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా చిన్నారెడ్డి కి బాధ్యతలు చేపట్టిన పదవికి పేరు తెచ్చే విధంగా పనిచేస్తున్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రగతి భవన్ నుప్రజాభవన్ గా మార్చి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమస్యలు ఉన్న ప్రజలు మంగళవారం, శుక్రవారం ప్రజా సమస్యలను వివరించుటకు ప్రజావాణిని ఏర్పాటు చేసి ఆ బాధ్యతను కూడా చిన్నారెడ్డిని నియమించిన అప్పటినుంచి ప్రజా సమస్య లను తీర్చుతూ ప్రజా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చే విధంగా పనిచేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ముందు ముందు మా నాయకునికి మంచి ఉన్నత పదవులు ఇచ్చి గౌరవించాలని అని అన్నారు. చిన్నారెడ్డి అభిమానులు కొందరు రక్తదానం చేయడం జరిగింది. వనపర్తి పట్టణ ఒకటో వార్డు నాయకులు రాగి వేణు స్కూల్లో నోట్ బుక్స్ ప్రధానం చేయడం జరిగింది. వనపర్తి మండల్ ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్ కొంతమంది బీద పిల్లలకు అన్నదానం చేయడం జరిగింది. చేయూత అనాధ ఆశ్రమంలో చరణ్ రాజ్ కేక్ కట్ చేసి పిల్లలకు అన్నదానం చేయడం జరిగింది.కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, జిల్లాకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్ వనపర్తి జిల్లా కోర్టు ప్లీడర్ న్యాయవాది కిరణ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు జానకి రాములు, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# అంతిమ యాత్రలో పాల్గొన్న

- సింగపురం ఇమ్మానియేల్ రాజ్

స్టేషన్ ఘనపూర్, తెలంగాణ ముచ్చట్లు



స్టేషన్ ఘనపూర్ ఎస్సీ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రిటైర్డ్ ఆర్టీసీ కార్మికుడు సింగపురం బాలరాజు శుక్రవారం మృతిచెందగా శనివారం వారి అంతిమయాత్రలో పాల్గొని స్వయంగా శవ పేటికను మోసి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర తనయుడు యువ నాయకులు సింగపురం ఇమ్మానియేల్ రాజ్. పార్టీని నమ్ముకున్న వారికి అండగా ఉంటామని మరోసారి నిరూపించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

వారి వెంట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్లూరి మౌనిక, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సింగపురం నాగయ్య, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రడపాక రాజ్ కుమార్, మండల అధ్యక్షురాలు జ్యోష్న,ఎంపీటీసీల మాజీ మండల అధ్యక్షులు సింగపురం దయాకర్, కార్యదర్శి నారగోని పద్మ, తిరుమల నాథ దేవస్థానం మాజీ వైస్ చైర్మన్ రెడ్ల సమ్మయ్య, మండల ఎస్సీ సెల్ నాయకులు సింగపురం రాజు, బిసి సెల్ నాయకులు తాటికొండ సంపత్, చిల్పురు మండల బిసి సెల్ అధ్యక్షులు బాలరాజు, ఎస్సీ సెల్ నాయకులు జీడి కార్నెల్, దేవస్థానం మాజీ డైరెక్టర్ గణేష్, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ మణి, గ్రామ శాఖ అధ్యక్షులు శివరాజు, .యువనాయకులు రాజశేఖర్, మనీష్, డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.



# వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా...

- ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు.

హసన్ పర్తి,తెలంగాణ ముచ్చట్లు:

హసన్ పర్తి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై హసన్ పర్తి, హనుమకొండ మండలాల పరిధిలోని 81 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 81 లక్షల 9 వేల 396 రూపాయల విలువగల చెక్కులను అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 7 లక్షల 20వేల 220 రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గంలో ఒక్క హసన్ పర్తి మండలంలోని ఏడాదిన్నర కాలంలో 400 మంది లబ్ధిదారులకు సుమారు నాలుగు కోట్ల విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది లక్షల కోట్ల అప్పులు ఉన్న పేద ప్రజల సంక్షేమాన్ని ఆపకుండా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ, సన్నాలకు 500 బోనస్, ఇటీవల ఎకరానికి 12 వేల రూపాయల రైతు భరోసా పథకం కింద హసన్ పర్తి మండలానికి 1394 మంది లబ్ధిదారులకు 12 కోట్ల 77 లక్షల 77 వేల 806 రూపాయలు రైతు భరోసా నిధులను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని అలాగే మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత కల్పిస్తుందని అందులో భాగంగానే మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సబ్సిడీ వంటి పథకాలను మహిళలకు అందిస్తున్నట్లు తెలియజేశారు. రాష్ట్రంలోని పేద వర్గాల ఆకలిని గుర్తించి వారికి కడుపునిండా అన్నం పెట్టాలని ఆలోచనతో రేషన్ షాపుల ద్వారా తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వర్ధన్నపేట నియోజకవర్గం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రతినిత్యం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రావు నరసింహారెడ్డి, ఆత్మకూరు ఎఎంసి వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ రెడ్డి, మెరుగు రాజేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు జోరిక పూల, డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్రె కిరణ్ కుమార్, మాజీ మండలాధ్యక్షుడు మేడిపల్లి మదన్ గౌడ్, వీసం సురేందర్ రెడ్డి ఎమ్మార్వో చల్లాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పీవీ నరసింహారావు జయంతి

కాజీపేట్ తెలంగాణ ముచ్చట్లు

కాజీపేట లోని డీజిల్ కాలనీ చౌరస్తాలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు డివిజన్ అధ్యక్షుడు షేక్ అజ్గర్ హుస్సేన్ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని పివి నరసింహారావు జయంతి కార్యక్రమాన్ని ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ విజయశ్రీ రజాలి మాట్లాడుతూ దివంగత నేత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఫైనాన్షియల్ అఫైర్స్ తో ఈరోజు భారతదేశం పురోగతి సాధించిందన్నారు. నరసింహారావు చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ ఇప్ప శ్రీకాంత్ ముదిరాజ్, తమ్ముడి మధు, మైనారిటీ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ బిలాల్, దువ్వ రాజులు, డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఓబిసి చైర్మన్ సాయి మల్లేష్, నరేంద్ర, ఎండి మదర్, నాగ మహేష్ డివిజన్ ప్రెసిడెంట్లు పోగుల సంతోష్ ,భరత్, షబ్బీర్, పోగుల రాకేష్, సయ్యద్ ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు .

# బంజారా శ్రేయస్సు కోసం కృషి చేస్తా

- వనపర్తి జిల్లా బంజారా సేవాలాల్ సేన అధ్యక్షులు కాట్రావత్ కురుమూర్తి



బంజారుల శ్రేయస్సు కోసం కృషి చేస్తానని వనపర్తి జిల్లా బంజారా సేవాలాల్ సేన అధ్యక్షులు కాట్రావత్ కురుమూర్తి అన్నారు. శనివారం హైదరాబాదులోని రామంతాపూర్ లో బంజారా సేవాలాల్ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ తరగతులకు వనపర్తి జిల్లా తరపున కాట్రావత్ కురుమూర్తి హాజరయ్యారు. ఈ శిక్షణా తరగతుల లో ప్రముఖులను కాట్రావత్ కురుమూర్తి మర్యాదపూర్వకంగా కలిశారు .వీటిలో ప్రముఖులైన హైకోర్టు ఫార్మర్ లాయర్ జోగురామ్ నాయక్ మరియు పద్మ శ్రీ అవార్డు గ్రహీత సోమ్లాల్ నాయక్ లను ఈ కార్యక్రమం అనంతరం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కురుమూర్తి నాయక్ మాట్లాడుతూ... ఎస్. సి, ఎస్. టీ, బీసీ, మైనార్టీ బిడ్డల శ్రేయస్సు కోసం తన వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు నాయక్, జూపాల్ నాయక్,ఇస్లావత్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# కాజీపేట లో వడ్డీ వ్యాపారి దారుణ హత్య

**కాజిపేట్ తెలంగాణ ముచ్చట్లు**



కాజీపేటలోని కడిపి కొండ బ్రిడ్జి సమీపంలో ఉన్న రైల్వే క్వార్టర్స్ లో వడ్డీ వ్యాపారి త్రిపురాధి నవీన్ కుమార్( 55) శుక్రవారం అర్ధరాత్రి దారుణ హత్యకు గురి కావడంతో స్థానికంగా సంచలనం సృష్టించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ లోని గిర్మాజీపేట కు చెందిన త్రిపురాది నవీన్ కుమార్ వడ్డీ వ్యాపారం నిర్వహిస్తుంటాడని తెలిపారు .అదే క్రమంలో కాజీపేట లోని రైల్వే క్వార్టర్స్ లో ఉండే గడ్డం ప్రవీణ్ కుమార్ కు ఆరు నెల క్రితం 50వేల రూపాయలు అప్పుగా ఇవ్వగా ఇట్టి డబ్బులు ప్రవీణ్ కుమార్ ఇవ్వక ఇబ్బందులకు గురి చేస్తున్నార న్నారు ఇట్టి విషయమై నవీన్ కుమార్ శుక్రవారం ఉదయం టి ఎస్ 03 4298 నంబర్ గల యాక్టివా బండిపై అప్పు వసూలు కోసం గడ్డం ప్రవీణ్ ఇంటికి వెళ్తున్నట్టు తన భార్యతో చెప్పి వెళ్లినట్లువారు తెలిపారు . తిరిగి సాయంత్రం వరకు నవీన్ కుమార్ రాకపోయేసరికి తన భర్త స్నేహితుడైన చేనుమల్ల సతీష్‌ను వెంట తీసుకొని వెతుక్కుంటు కాజీపేట లోని రైల్వే క్వార్టర్స్ లో ఉండే గడ్డం ప్రవీణ్ కుమార్ కు చెందిన రైల్వే క్వార్టర్ నంబర్ 583/4 ఇంటిలో చూడగా నవీన్ కుమార్ రక్తం మడుగులో పడి చనిపోయి ఉన్నాడని, అతని తలకు బలమైన గాయమై రక్తం కారిందని కుడి కన్ను బొమ్మపై ఎడమ చేయి పై కత్తితో పొడిచిన గాయాలు ఉన్నాయని వారు తెలిపారు. నవీన్ కుమార్ ను చంపితే తనను డబ్బులు అడిగే వారు ఉండరని ఉద్దేశపూర్వకంగా గడ్డం ప్రవీణ్ కుమార్ తన భర్తను చంపాడని అలాగే తన భర్త మెడలో ఉన్న 55 గ్రాముల పులిగోరు లాకెట్ బంగారం గొలుసు రుద్రాక్ష మాల బంగారుది 25 గ్రాములు 8 చేతి ఉంగరాలు 40 గ్రాములు బంగారు చేతి కడియం 35 గ్రాములు కల వస్తువులను ప్రవీణ్ కుమార్ దొంగలించుకొని పోయాడని వాటి విలువ సుమారు రూ 6 లక్షలు ఉంటుందని వారు తెలిపారు. తన భర్తను హత్య చేసే బంగారు ఆభరణాలు ఎత్తుకుపోయిన గడ్డం ప్రవీణ్ కుమార్ పై తగిసిన చర్య తీసుకోవాలని నవీన్ కుమార్ భార్య మాధవి పోలీసులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సంఘటనా స్థలాన్ని కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డితో పాటు క్లూ టీం సందర్శించి వివరాలు సేకరించారు

## కంటితుడుపుగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జూరాల పర్యటన

- **మాజీమంత్రి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**



కంటితుడుపుగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జూరాల పర్యటన ఉందని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి విమర్శించారు.

జూరాలలో ఐరన్ రోప్ లు తెగడం సాధారణం అయితే అసలు జూరాల పర్యటనకు ఎందుకు వచ్చారు. ?ఆ సమస్యతో ప్రాజెక్టుకు ఎలాంటి ఇబ్బందులు లేకుంటే ఆఘమేఘాల మీద మంత్రి పర్యటన ఎందుకు ?మరి వచ్చిన మంత్రి స్పిల్ వే, క్రస్ట్ గేట్లు, ఐరన్ రోప్ లు తెగిన వాటిపై ఎందుకు పరిశీలన చేయలేదు. తెలంగాణ ప్రాజెక్టుల మీద కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు.. కేవలం మొక్కుబడిగా విధులు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పాలనలో ధ్వంసమైన తెలంగాణ వ్యవసాయ రంగాన్ని బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ నిలబెట్టారు. కేవలం ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో తిరిగి సమూలంగా నాశనం చేస్తున్నారు.కాంగ్రెస్ కుట్రలకు ప్రజలు సమాధానం చెప్పడం ఖాయం. జూరాల ప్రాజెక్టులో ఐరన్ రోప్ లు తెగిన విషయంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మొక్కుబడి పర్యటనపై ఒక ప్రకటనలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి విమర్శించారు.

## కాంగ్రెస్ పార్టీ పెద్దమందడి మండల అధ్యక్షునిగా తనకు అవకాశం కల్పించాలి

- **సీనియారిటీకి ప్రాధాన్యత ఇచ్చి పార్టీ విదేయులకు ప్రాధాన్యత ఇవ్వాలి**
- **అన్ని వర్గాలను కలుపుకొని మండల కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తా**
- **ముప్పూరి సురేష్ కాంగ్రెస్ నాయకులు**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**



వనపర్తి జిల్లా పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా తనకు అవకాశం కల్పించాలని మణిగిల్ల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముప్పూరి సురేష్ అన్నారు. శనివారం పెద్దమందడిలో ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ... చాలాకాలంగా ఒకే పార్టీలో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా ఉన్నానని సురేష్ తెలిపారు. ఎమ్మెల్యే ఎన్నికలలో ఎంతో కష్టపడి పని చేసి క్రియాశీలకంగా పని చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపుకు తన వంతు కృషి చేశానని పేర్కొన్నారు. అవకాశాలు వచ్చిన పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా కొనసాగానని, పార్టీ పిలుపుమేరకు గతంలో మనగిల్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేశానని తెలిపారు. ఒకే పార్టీలో ఉండి పార్టీ కోసం కష్టపడ్డ తనకు పార్టీ గుర్తించి పెద్దమందడి మండల అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరుతున్నాను. కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చిన జోడో యాత్ర, పార్టీ సభలకు, సమావేశాలకు అనేక కార్యక్రమాలకు జన సమీకరణ చేసి, పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమంలో పాల్గొని పార్టీలో క్రియాశీలంగా పాత్ర పోషిస్తున్నానని అన్నారు.అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో మాదిగలకు గౌరవం గుర్తింపు ప్రత్యేకత ఉందన్నారు.మాదిగ సామాజిక వర్గమైన నాకు అవకాశం కల్పించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు. వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆధ్వర్యంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పెద్దమందడి మండలం లోని అన్ని ఎంపీటీసీ, జడ్పీటిసి, సర్పంచుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేసి గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. కష్టపడ్డ కార్యకర్తకు పార్టీలో గుర్తింపు దక్కుతుందని నమ్ముతూ.. పార్టీ బలోపేతానికి కష్టపడి పని చేస్తానని, పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పెద్దలకు విజ్ఞప్తి చేస్తున్నానని సురేష్ తెలిపారు.

# రష్మితకు ల్యాప్‌టాప్ బహూకరణ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ఇందూరి రష్మిత 2025 సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షల్లో 996/1000 మార్కులు సాధించి, తెలంగాణ రాష్ట్రంలో ప్రథమ స్థానం పొందింది. ఈ అపూర్వ విజయాన్ని డిస్టిక్ ఎన్నారై ఫౌండేషన్ కార్యదర్శి బండి నాగేశ్వరరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య ల దృష్టికి తీసుకెళ్లారు. నగరపాలక సంస్థ కమిషనర్ చొరవతో, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ సమక్షంలో రష్మితను ఘనంగా సన్మానించారు. అంతేకాకుండా, ఆమె ఉన్నత విద్యాభ్యాసానికి ఉపయోగపడేందుకు 70 వేల రూపాయల విలువ గల హెచ్పి ల్యాప్‌టాప్‌ను కలెక్టర్ చేతుల మీదుగా బహూకరించారు. తన ప్రతిభకు తగిన గుర్తింపుగా రష్మిత, తమిళనాడు తంజావూరులోని శాస్త్ర యూనివర్సిటీలో బిటెక్ సిఎస్ఇ కోర్సులో సీటు సాధించింది. అయితే కుటుంబ పేదరికం కారణంగా చదువును కొనసాగించడంలో తీవ్ర ఆర్థిక సమస్యలు ఎదురయ్యాయి. తండ్రి సత్యనారాయణ ముత్తగూడెం గ్రామం లో ఒక ప్రైవేటు స్కూల్లో చిన్న ఉద్యోగి. ఈ నేపథ్యంలో ఆమె జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్, ఎన్నారై ఫౌండేషన్ లను సంప్రదించింది."కేవలం పేదరికం



కారణంగా ఒక ప్రతిభాశాలి తన బంగారు భవిష్యత్తును కోల్పోకూడదు" అనే తాత్పర్యంతో ముగ్గురు అధికారులు రష్మితకు ఆర్థికంగా, మానసికంగా భరోసానిచ్చారు. ఈ సందర్భంగా వారు రష్మితకు "విద్యే నీకు ప్రపంచానికి పరిచయం. కష్టపడి చదువుకుంటే విజయాలు నిన్ను అనుసరిస్తాయి" అంటూ ప్రోత్సహక వాక్యాలు చెప్పారు. దాతల సహకారం తో తనకు కళాశాల ఫీజులు కట్టడానికి ఎన్ఆర్ఐ ఫౌండేషన్ సిద్ధంగా ఉన్నట్లు కార్యదర్శి బండి నాగేశ్వర్ రావు తెలియజేశారు.





# రెసిడెన్షియల్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**స్టేషన్ ఘనపూర్,తెలంగాణ ముచ్చట్లు:**

స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ధర్మసాగర్ మండలంలోని సోషియల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కరుణాపురంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల రెసిడెన్షియల్ విద్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఆయన స్వయంగా పరిశీలించారు.

ధర్మసాగర్ పాఠశాలలో విద్యార్థులకు భోజనం నాణ్యత, త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల నిర్వహణ, మరుగుదొడ్లు, చెత్త పారుదల వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. సీజనల్ జ్వరాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, పరిసర పరిశుభ్రత పాటించాల్సిన అవసరం ఉందని ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు. విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడిన కడియం శ్రీహరి, తరగతిలోకి వెళ్లి వారికి స్వయంగా పాఠం చెప్పారు. పలు ప్రశ్నలు అడిగి విద్యార్థుల ప్రగతిని అంచనా వేశారు.

విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే, వారు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలపై చలించిపోయారు. ఫర్నిచర్ లేకపోవడంతో విద్యార్థులు నేలపై కూర్చోవడాన్నిగమనించి వెంటనే గురుకుల సెక్రటరీతో ఫోన్‌లో మాట్లాడి, జులై నెలలోగా అన్ని అవసరమైన సౌకర్యాలు కల్పించాల్సిందిగా కోరారు. హాట్ వాటర్ సదుపాయం, భవనం మార్పు వంటి అంశాలపై కూడా చర్చించారు. పాఠశాల కొత్త భవనానికి తరలించేందుకు తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, మెనూ ప్రకారం భోజనం ఇచ్చేందుకు పాటించాల్సిన విధానాలు వివరించారు. విద్యార్థుల పట్ల ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఏ సమస్యనైనా అధికారుల దృష్టికి తక్షణమే తీసుకురావాలని సూచించారు.

తర్వాత కరుణాపురంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేశారు. ఆహారం, తాగునీరు, వంటగది, తరగతి గదులు, మరుగుదొడ్ల పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి మెనూ అమలుపై స్పందన తీసుకున్నారు. పదోతరగతి ఫలితాల వివరాలు, హాజరు శాతాన్ని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వారు ప్రణాళికాబద్ధంగా చదివేలా ప్రోత్సహించాలని పాఠశాల సిబ్బందిని కోరారు.

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నూతన ఎన్నిక

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చింతకాని మండలం అధ్యక్షులుగా వేముల జానకిరాములు (కోమట్లగూడెం గ్రామం) కార్యదర్శిగా గోగుల ఆదినారాయణ (నేరడ గ్రామం) వీరితోపాటు 19 మందిరి మండల కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులను పలువురు అభినందించారు.






## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో వెంకటగిరి గ్రామానికి చెందిన నెత్తుకొప్పుల వెంకన్న 60,000 బట్టు మానస 22,500 కలకోటి సొమ్మ 40,000 సీఎంఆర్ఎఫ్ చెక్కును క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి అందించడం జరిగింది .... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మెండే వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు...

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదలకు ఆర్థిక తోడ్పాటు

- **సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ దయాకర్ రెడ్డి**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్వాహకం కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని అయినప్పటికీ వాటిని సరిచేసుకుంటూ ఇందిరమ్మ ప్రభుత్వం పేదలకు ఆర్థిక తోడ్పాటు అందిస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. ఖమ్మం, కూసుమంచిలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయాల్లో ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీ, తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ శనివారం జరిగింది. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో జరిగిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దయాకర్ రెడ్డి మాట్లాడుతూ .... రాష్ట్ర ఖజానాలో సరిపడా నిధులు లేకపోయినా అనేక ఇబ్బందులు పడుతూనే ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని, భవిష్యత్తులోనూ అమలు చేస్తుందని తెలిపారు. మంత్రి పొంగులేటి హయంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకువెళ్తుందని పేర్కొన్నారు. అందులో భాగంగానే తాజాగా తిరుమలాయపాలెం మండలానికి మంత్రి చొరవతో నూతన ఐటీఐ కళాశాల (ఏటీసీ సెంటర్) మంజూరైందని వెల్లడించారు. ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలానికి చెందిన 72మంది లబ్ధిదారులకు రూ. 21.53లక్షలు, తిరుమలాయపాలెం మండలానికి చెందిన 70మంది లబ్ధిదారులకు రూ. 24.46లక్షలు, కూసుమంచి మండలానికి చెందిన 79మంది లబ్ధిదారులకు రూ.25.02లక్షలు విలువైన చెక్కుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఆయా మండలాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక



# పీడిత ప్రజల పక్షాన నిరంతరం పోరాడేది సిపిఐ

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి.**




**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

పీడిత ప్రజల పక్షాన నిరంతరం పోరాడే పార్టీ సిపిఐ అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జితేందర్ రెడ్డి అన్నారు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చింతకాని మండల మహాసభ శనివారం రామకృష్ణాపురం గ్రామంలో పెరిక ప్రభాకర్ నగర్ నందు మార్గం శ్రీను గోగుల ఆదినారాయణ అధ్యక్షత న జరిగింది. మహాసభకు ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర సమితిసభ్యులు జముల జితేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలకు సిద్ధం కావాలని బడుగు బలహీన వర్గాల విడుత ప్రజల పక్షాన నిరంతరం పోరాడే పార్టీ సిపిఐ అన్నారు దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా అమ్ముతుందని దేశ ప్రజల పట్ల మోడీ ప్రభుత్వానికి ఏమాత్రం చెత్తసిద్ధి లేదని ధరలు పెరిగిపోయి సామాన్యుడు బతకలేని పరిస్థితి ఏర్పడుతుంటే యుద్ధం పేరుతో దేశాన్ని మతం పేరుతో దేశ ప్రజలను విచ్ఛిన్నం చేసి కులాలు, మతాలుగా విభజించి దేశాన్ని చేస్తుందని ఆయన విమర్శించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతుల పట్ల వ్యవసాయ కూలీల పట్ల మోడీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించి ఉపాధి హామీ పథకాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలు అరికట్టలేని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అధిపతులకు లక్షల కోట్లు ఖర్చు పెడుతుందని లక్షల కోట్లు బ్యాంకు రుణాలు రద్దు చేస్తుందని ఆయన విమర్శించారు. రానున్న కాలంలో మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల మీద పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని కార్మిక వర్గాన్ని కోరారు.అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడుగా వేముల జానకిరాములు , కార్యదర్శిగా గోగుల ఆదినారాయణ తో పాటు 19 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మహాసభ ప్రారంభ సూచికగా పగిడిపల్లి ఏసు పతాకావిష్కరణ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట సమితి సభ్యులు కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, జిల్లా సమితి సభ్యులు పావులూరి మల్లిఖార్జునరావు, పగిడిపల్లి ఏసు, కూచిపూడి రవి,రాసాల మోహన్ రావు దూసరి శ్రీరాములు పార్టీ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సహాయ కార్యదర్శులు అబ్బూరి మహేష్, మార్గం శ్రీను , మాజీ ఎంపిపి కన్నెబొఇన విజయమ్మ రైతు సంఘం మండల అధ్యక్షులు దొబ్బల వెంగలరావు, కార్యదర్శి పదిమెల వెంకటనరసయ్య గ్రామ కార్యదర్శి పగిడిపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# భూములు పోయినా పరిహారం లేని పాలన

- **మున్నేరు నిర్వాసితులను కలిసిన బిజెపి నేతలు.**
- **"పరిహారం ఇవ్వకుంటే ఆందోళన తప్పదు"**
- **బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు హెచ్చరిక.**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

భూములు తీసుకుంటూ పరిహారం ఇవ్వకుండా పనులు చేపట్టడమంటే... ఇది రాజ్యాంగాన్ని తాకట్టు పెట్టడమే. ఇది ప్రభుత్వ పశుత్వాన్ని స్పష్టంగా చూపించే ఉదాహరణ" అంటూ భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మండిపడ్డారు. శనివారం రోజున ఖమ్మం నగరంలోని 29,30 డివిజన్లో మున్నేరు నిర్వాసితులను కలిశారు. ఈ సందర్భంగా బాధితులు ఇచ్చిన విజ్ఞపన పత్రాలను స్వీకరించినారు. మున్నేరు వరదల వల్ల గత ఏడాది సర్వస్వం కోల్పోయిన నేటి వరకు పూర్తిస్థాయిలో నష్ట పరిహారం అందలేదని బాధితులు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులకి విన్నవించుకున్నారు. అంతేకాకుండా మున్నేరుకు ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణం వల్ల వందలాది ఎకరాల భూములు కోల్పోతున్న వాటికి పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందించలేదని బాధితులు గోడు వెళ్లబుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

"ఇది మా పార్టీ సిద్ధాంతానికి అనుగుణంగా ప్రజల మధ్య ఉండే సంకల్పానికి నిదర్శనం. బాధితుల కోసం అవసరమైతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.. వరదల వల్ల బతుకులు బతుకులా లేని స్థితిలో ఉన్న ప్రజలు - తమ భూములు కోల్పోయి నష్టపరిహారాన్ని ఆశగా ఎదురుచూస్తున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం కళ్లు మూసుకుని నిర్మాణ పనులకు ఎగబడి, ప్రజలపై దౌర్జన్యం చేస్తోందన్నారు. "ప్రజల కష్టం కనిపించదు కానీ కరకట్ట మాత్రం కనిపిస్తుందా?" అంటూ అధికారుల తీరుపై ఆయన బహిరంగంగా విమర్శలు గుప్పించారు. అంతేకాకుండా "ప్రజల భూములను తీసుకొని, వారిని అడగకుండా కట్టలు వేసే ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహసించడమే చేస్తోంది" అన్నారు.2013 భూసేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు న్యాయం జరగాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతామని స్పష్టం చేశారు. ప్రభుత్వ అధికారులతో మాట్లాడి, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మైసమ్మ గుడి వద్ద గ్యాస్ గోడౌన్ పక్కన ఉన్న భూసేకరణ ప్రాంతాన్ని బీజేపీ నేతలు పరిశీలించారు. మూడో పట్టణ భాజపా అధ్యక్షురాలు దార్ల మల్లీశ్వరి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, బీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్వీ ఎస్ యాదవ్, మూడవ పట్టణ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ , మందడపు సుబ్బారావు, గడీల నరేష్, మృత్యుంజయరావు, రజినీ రెడ్డి , మనీ, రుద్రగాని మాధవ్, తోడుపునూరి రవీందర్ , యుగేందర్ ,శ్రీకాంత్ ,వల్లాల రమేష్, వేముల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





# ఇరువురు జర్నలిస్టుల కు రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేసిన టీయూడబ్ల్యూజె (టీజేఎఫ్)

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మం జిల్లా కేంద్రంలో జర్నలిస్టులుగా పనిచేస్తున్న ఇరువురు జర్నలిస్టు లకు టీయూడబ్ల్యూజె (టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి మరియు యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నెబొయిన సాంబ శివరావు ల ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం చేసి ఔదార్యం చాటుకుంది. నమస్తే తెలంగాణ పత్రిక స్టాఫ్ ఫోటోగ్రాఫర్ బండారి మహేష్ తల్లి బండారి రమణ శుక్రవారం బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో అకాల మరణం చెందారు. శనివారం రేవతి సెంటర్ లో ఉన్న మహేష్ స్వగృహానికి వెళ్లిన టీయూడబ్ల్యూజె (టీజేఎఫ్) జర్నలిస్టు బృందం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ మహేష్ కుటుంబాన్ని పరామర్శించి,సానుభూతి తెలిపారు.ధైర్యంగా ఉండాలని ఓదార్చారు.కుటుంబ ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయంగా ఆకుతోట ఆదినారాయణ రూ.10 వేలు ఆర్థిక సహాయం ను అందజేశారు.

**అధైర్యం పడొద్దు అండగా ఉంటాం...**

ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ లో కామెర్ల వ్యాధితో చికిత్స పొందుతున్న
సాక్షి టివి ఛానల్ స్టాఫ్ వీడియో జర్నలిస్టుగా పనిచేస్తున్న సతీష్ ను శనివారం హాస్పిటల్ కు వెళ్లి
టీయూ డబ్ల్యూయుజె (టీజేఎఫ్) బృందం పరామర్శించింది. జర్నలిస్టు ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు
అధైర్యం చెందొద్దని యూనియన్ అండగా ఉంటోందని భరోసా ఇచ్చారు. ఎలాంటి అవసరం ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని నాయకులు కోరారు.మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లతో మాట్లాడతామని హామీ ఇచ్చారు. సతీష్ కు యూనియన్ తరుపున తక్షణ సహాయంగా రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకుంది. ప్రముఖ టీవీ యాంకర్ స్వేచ్ఛ మృతికి జర్నలిస్టుల బృందం ఖమ్మం ప్రెస్ క్లబ్లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సాక్షి టివి బ్యూరో చీఫ్ మహేందర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, మహిళ జర్నలిస్ట్ వంగూరి ఈశ్వరి, సరస్వతి భట్ల శ్రీధర్ శర్మ, ఎలక్ట్రానిక్ మీడియా టౌన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు యలమందుల జగదీష్,అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, జిల్లా నాయకులు ఉట్ల వెంకట సాయికృష్ణ, గంటెలా కుమార్, మీడియా ఇంచార్జ్ తిరుపతిరావు, సాయి,
వీడియో జర్నలిస్టులు వడ్డే పృధ్వి, గణేష్, బుర్లా రాజు, సునీల్, హరి, ముత్యాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# స్వేచ్ఛకు టీడబ్ల్యూజేఎఫ్ నివాళి

- కొవ్వొత్తులు వెలిగించి సంతాపం
- మహా టీవీపై దాడిని ఖండిస్తూ నిరసన

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

కవి, రచయిత, జర్నలిస్టు స్వేచ్ఛకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ శనివారం నివాళి అర్పించింది. కొవ్వొత్తులు వెలిగించి ఖమ్మం జడ్పీ సెంటర్ లో సంతాపం ప్రకటించారు. ఆమె మరణం అత్యంత బాధాకరమని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, బాధ్యులు సయ్యద్ ఖదీర్ పేర్కొన్నారు. జర్నలిస్టుగా వివిధ మీడియా సంస్థల్లో తన అద్భుతమైన వ్యాఖ్యానంతో ఆకట్టుకున్నారని తెలిపారు. న్యూస్ రీడర్ గా పేరుప్రఖ్యాతులు సంపాదించుకున్న స్వేచ్ఛ మనోవేధనతో బలవన్మరణానికి పాల్పడటం విషాదకరమని పేర్కొన్నారు. స్వేచ్ఛ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. స్వేచ్ఛ మృతికి జోహార్లర్పించారు.

మహా టీవీపై దాడికి ఖండన వ్యతిరేక వార్తలు ప్రసారం చేస్తున్నారని మహా టీవీ పై దాడి చేయడాన్ని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఖండించింది. మహా టీవీ ఖమ్మం జిల్లా ప్రతినిధి రామకృష్ణ నేతృత్వంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి టీడబ్ల్యూజేఎఫ్ మద్దతు ప్రకటించింది. స్థానిక జడ్పీ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన నిరసనలో నేతలు మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని స్పష్టంగా కనిపిస్తోందన్నారు. సొంత పత్రికా, చానళ్లను నిర్వహిస్తూ ప్రత్యర్థులపై ఇష్టారీతిన వార్తలు ప్రసారం చేస్తూ... వారికి వ్యతిరేకంగా వార్తలు వస్తే మాత్రం దాడులకు పాల్పడడం అత్యంత దుర్మార్గమని అన్నారు. తాటికాయంత అక్షరాలతో బీఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా ప్రత్యర్థులపై విష ప్రచారాన్ని సాగిస్తున్న కేటీఆర్, కేసీఆర్ తమ దాకా వచ్చేసరికి దాడులకు పాల్పడటం హేయమైన చర్య అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు ఫోరం రాష్ట్ర నాయకులు టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, జక్కంపూడి కృష్ణ, నాయకులు దువ్వా సాగర్, మానుకొండ రవికిరణ్, రామకృష్ణ, కె. నాగేశ్వరరావు, మూర్తి, కోటి శివారెడ్డి, చేబ్రోలు నారాయణ, సుభాన్, అర్షద్, పాషా, గోపి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులు

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి జన్మదినం సందర్భంగా.. పెద్దమందడి మండల కాంగ్రెస్ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో పెద్దమందడి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముక్కు సొంటితనానికి క్రమశిక్షణకు పెట్టింది పేరు డా.చిన్నారెడ్డి అని అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమానికి బాటలు వేసి తెలంగాణ రాష్ట్రం సాధించిన ఉద్యమ నేతకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు. నాలుగు దశాబ్దాలపైబడి ఒకే పార్టీని నమ్ముకొని, ప్రజాసేవలో అవినీతికి తావు ఇవ్వని రాజనీతిజ్ఞుడు ఎవరైనా ఉన్నారంటే అందుకు నిదర్శనం చిన్నారెడ్డి గారు అని సంతోషం వెలిబుచ్చారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తికి జన్మదిన శుభాకాంక్షలు చెప్పడం, చాలా గర్వపడుతున్నామని, ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో, భవిష్యత్తులో మరెన్నో పదవులు అధిరోహించాలని మనసు పూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. శుభాకాంక్షలు తెలిపిన పెద్దమందడి మండల అధ్యక్షుడు సి.పెంటన్న యాదవ్ గట్టుమన్యం జిల్లా ఎస్సీ సెల్ & మోజెర్ల మాజీ సర్పంచ్, పి.ఎ.సి.ఎస్ అధ్యక్షుడు పి.విష్ణువర్ధన్ రెడ్డి, మనిగిల్ల మాజీ సర్పంచ్ కొండా రవీందర్ రెడ్డి, మనిగిల్ల రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక





# ఆర్థిక సంస్కరణల పితామహుడికి సీఎం రేవంత్ నివాళి

- దేశాన్ని ప్రగతిపథంలో నడిపించడంలో పీవీ పాత్ర ఎనలేనిది : సీఎం
- ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలో బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టారు
- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

మాజీ ప్రధాన మంత్రి, భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు సేవలను గుర్తు చేసుకున్నారు. బహుభాషాకోవిదుడిగా, రచయితగా, ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ఆయన దేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. దేశాన్ని ప్రగతిపథంలో నడిపించడంలో పీవీ పాత్ర ఎనలేనిదన్నారు. సీఎంతో పాటు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి.. పీవీకి నివాళులు అర్పించారు. మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు జయంతి సందర్భంగా పీవీ ఘాట్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రధానిగా, ముఖ్యమంత్రిగా పీవీ దేశంలో రాష్ట్రంలో అనేక సంస్కరణలు తెచ్చారన్నారు.



ఆర్థిక సంస్కరణలతో భారత దేశాన్ని ప్రపంచంలో బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టారని గుర్తుచేశారు. భూ సంస్కరణలతో సమాజంలో సమానత్వానికి కృషి చేశారని తెలిపారు. భూ సంస్కరణలో భాగంగా కాంగ్రెస్ ఇప్పటి వరకు 24 లక్షల ఎకరాలకు పైగా భూమిని పేదలకు పంచిందన్నారు. తెలంగాణలో గత పదేళ్లు పాలించిన ప్రభుత్వం ధరణి తెచ్చి పేదలను ఇబ్బంది పెట్టిందని విమర్శించారు. పేదల హక్కులను కాపాడడానికి భూభారతి చట్టాన్ని తెచ్చామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## నా వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోవద్దు

- కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ విచారణకు హాజరైన కొండా మురళి
- తన వ్యాఖ్యలపై ఛైర్మన్ మల్లు రవికి వివరణ అందజేత
- కార్యకర్తలను పట్టించుకోవాలనే ఉద్దేశంతోనే మాట్లాడానని స్పష్టీకరణ
- రేవంత్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలన్నదే తన కోరిక అని వెల్లడి



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కొండా మురళి తన వివాదాస్పద వ్యాఖ్యలపై పార్టీ క్రమశిక్షణ కమిటీ ముందు హాజరై వివరణ ఇచ్చారు. ఇటీవల కొందరు పార్టీ నేతలను ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలపై ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు అధిష్ఠానానికి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పీసీసీ క్రమశిక్షణ కమిటీ ఆయనకు నోటీసులు జారీ చేసింది, దీంతో కొండా మురళి శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌కు పెద్దసంఖ్యలో తన మద్దతుదారులు, కార్యకర్తలతో తరలివచ్చారు. క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి ముందు హాజరై తన వాదనను వినిపించారు. తన వ్యాఖ్యల వెనుక ఉన్న ఉద్దేశాలను వివరిస్తూ ఆరు పేజీల రాతపూర్వక లేఖను కమిటీకి సమర్పించారు. విచారణ అనంతరం కొండా మురళి మీడియాతో మాట్లాడుతూ, "నా వ్యాఖ్యలపై మల్లు రవి గారికి పూర్తిగా వివరణ ఇచ్చాను. కాంగ్రెస్ నేతలంటే నాకు ఎంతో గౌరవం ఉంది. కొందరు నేతలపై నేను చేసిన వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోవద్దు. నేను బలవంతుడినో, బలహీనుడినో ప్రజలందరికీ తెలుసు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలను పట్టించుకోవాలనే ఉద్దేశంతోనే అలా మాట్లాడాను" అని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడమే తన లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. "గత 40 ఏళ్లుగా బీసీల సంక్షేమం కోసం పోరాడుతున్నాను. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మళ్లీ సీఎం కావాలి. రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలనే తపన మా అందరిలో ఉంది" అని కొండా మురళి పేర్కొన్నారు. మేము పంపిన నోటీసుకు స్పందించి కొండా మురళి విచారణకు వచ్చారు. ఆయన తన వాదనను మాకు వినిపించారు. రాతపూర్వకంగా కూడా సుదీర్ఘమైన వివరణ ఇచ్చారు" అని మల్లు రవి తెలిపారు. కొండా మురళి ఇచ్చిన వివరణను పరిశీలించిన తర్వాత పార్టీ అధిష్ఠానం తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.



## దీన్ని తొక్కే కదాని పడేస్తే అద్భుత లాభాలని కోల్పోతారు?

వెల్లుల్లి తొక్క ఆరోగ్యానికి చాలా రకాలుగా మేలు చేస్తుంది. మనకు పాదాల వాపు సమస్య ఉంటుంది. ఈ సమస్యని ఈజీగా తగ్గించడానికి మార్కెట్లో చాలా రకాల నూనెలు అందుబాటులో ఉన్నప్పటికీ, మీరు వెల్లుల్లి తొక్కను ఉపయోగించడం ద్వారా ఈ నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. ఉదయం సాయంత్రం వెల్లుల్లి పొట్టులో తేనె వేసుకుని తీసుకుంటే ఆస్తమా నుంచి బయటపడొచ్చు. అలాగే కాళ్ల వాపుల నుండి కూడా వెల్లుల్లి పొట్టు రక్షిస్తుంది. ఇందుకోసం వెల్లుల్లి తొక్కను నీటిలో ఉడకబెట్టాలి. బాగా మరిగిన నీరు గోరు వెచ్చగా ఉన్నప్పుడు మీ పాదాలను ఆ నీటిలో ఉంచండి. క్రమంగా, పాదాల వాపు, నొప్పి నుండి ఉపశమనం పొందుతారు. జుట్టు రాలడం లేదా తెల్ల జుట్టు సమస్యతో బాధపడుతుంటే, వెల్లుల్లి తొక్క నీరు ప్రయోజనకరంగా ఉంటుంది. దీని కోసం, వెల్లుల్లి తొక్కను నీటిలో ఉడకబెట్టి, ఆపై ఈ నీటితో మీ జుట్టును కడగాలి. లేదా స్ప్రే బాటిల్‌లో పోసుకుని జుట్టుకు, మాడుకు బాగా స్ప్రే చేసుకోవాలి. చుండ్రు, పేండ్లు వంటి సమస్యలతో బాధపడేవారు వెల్లుల్లి పేస్ట్‌లో కొంచెం నీళ్లు కలిపి తలకు బాగా పట్టించాలి. మరొక పద్ధతి కూడా ఉంది. వెల్లుల్లి తొక్కను వేయించి పొడి చేసి కొబ్బరినూనెలో కలిపి జుట్టుకు రాసుకుంటే తెల్లజుట్టు వేరు నుండే నల్లగా మారడం ప్రారంభమవుతుంది. వెల్లుల్లి తొక్కను నీటిలో కాసేపు నానబెట్టి ఆ తర్వాత ఈ నీటిని అలర్జీ ఉన్న ప్రాంతంలో అప్లై చేయండి. ఈ రెమెడీని ప్రతిరోజూ చేయడం వల్ల దురద సమస్య నుండి త్వరగా ఉపశమనం పొందుతారు. అంతే కాదు ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు మొటిమలను తగ్గించడంలో కూడా మేలు చేస్తాయి. ఇంకా వెల్లుల్లి తొక్కను నీటిలో కాసేపు నానబెట్టి ఆ తర్వాత ఈ నీటిని అలర్జీ ఉన్న ప్రాంతంలో అప్లై చేయండి. ఈ రెమెడీని ప్రతిరోజూ చేయడం వల్ల దురద సమస్య నుండి త్వరగా ఉపశమనం పొందుతారు.

## ఖాళీ కడుపుతో కొత్తిమీర నీళ్లు తాగితే..?

కొత్తిమీర నీరు ఎసిడిటీ, పిత్తాను తగ్గించడంలో చాలా మేలు చేస్తుంది. కొత్తిమీరలోని గుణాలు పొట్టకు మేలు చేస్తాయి. కొత్తిమీర నీరు తాగడం వల్ల కడుపులో యాసిడ్ స్థాయి తగ్గుతుంది. ఎసిడిటీ వల్ల వచ్చే మంట, నొప్పి తగ్గుతుంది. కొత్తిమీరలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది అసిడిటీ వల్ల వచ్చే సమస్యలను తగ్గిస్తుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో కొత్తిమీర నీరు తాగడం వల్ల కడుపు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. కొత్తిమీర నీరు మలబద్ధకం సమస్య నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. కొత్తిమీరలో అధిక పీచు ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.




కొత్తిమీర గింజలలో ఉండే థైమోల్ అనే పదార్థం మలబద్ధకం నుండి ఉపశమనం కలిగించే జీర్ణ రసాల స్రావాన్ని పెంచుతుంది. అలాగే, కొత్తిమీర నీటిని తీసుకోవడం వల్ల శరీరంలో నీటి శాతం పెరుగుతుంది. ఇది మలబద్ధకం నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. బరువు నియంత్రణ, బరువు తగ్గడంలో కొత్తిమీర నీరు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. కొత్తిమీరలో ఉండే ఫైబర్ కడుపు నిండుగా ఉంచుతుంది. ఆకలి దప్పులను తగ్గిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. బరువు నియంత్రణలో సహాయపడుతుంది. కొత్తిమీరలో ఉన్న పాలీఫెనాల్ యాంటీ ఆక్సిడెంట్లు కొవ్వును కరిగించడంలో సహాయపడతాయి. థైరాయిడ్ సమస్యలకు సహజ నివారణగా పనిచేస్తుంది. కొత్తిమీర ఆకులు, కాండం యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి సరైన థైరాయిడ్ పనితీరుకు సహాయపడతాయి.

వీటిని మామిడిపండ్లతో కలిపి తిన్నారంటే..

## విషంతో సమానమే.!

పండ్లకు రారాజు మామిడి. వేసవి వచ్చిందంటే చాలు.. అందరూ కూడా నోరూరించే మామిడిపండ్లను తెగ లాగించేస్తుంటారు. మామిడిలో విటమిన్ ఎ, సితో పాటు ఐరన్, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి కావల్సినంత శక్తిని అందిస్తాయి. అయితే మామిడితో పాటు కొన్ని ఆహార పదార్థాలను తింటే.. కచ్చితంగా లేనిపోని అనారోగ్య సమస్యలను కొనితెచ్చుకున్నట్టే. మరి అవేంటంటే.? మామిడి పండ్లు తిన్న వెంటనే పెరుగు తినడం సరి కాదని వైద్యులు చెబుతున్నారు. ఈ రెండిరటిని కలిపి తినడం వల్ల ఎక్కువగా కార్బన్ డయాక్సైడ్ తయారయ్యి.. శరీరానికి చాలా సమస్యలు తెచ్చిపెడుతుందట. అలాగే మామిడితో పాటు మిరపకాయలు తిన్నా.. కడుపు, చర్మ వ్యాధులకు దారి తీస్తుందని



వైద్యుల సూచన. మామిడి, కాకరకాయ కలిపి తినడం వల్ల వికారం, వాంతులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగుతుందట. ఇక మామిడి తిన్న వెంటనే శీతల పానీయాలు తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయని డాక్టర్లు చెబుతున్నారు. డయాబెటిక్ రోగులకు ఇది చాలా ప్రమాదకరమని అంటున్నారు. అటు మామిడి తిన్న తర్వాత నీరు తాగితే కడుపు నొప్పి, గ్యాస్, అసిడిటీ ఏర్పడతాయట. అందుకే మామిడి తిన్న అరగంటకు నీరు తాగాలని వైద్యులు సూచిస్తున్నారు.




## బెండకాయ తింటే జరిగేది ఇదే..

బెండకాయ.. చాలా మంది ఇష్టపడే కూరగాయల్లో ఇది కూడా ఒకటి. దీని గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన పని లేదు. దాదాపు ప్రతి ఇంటిలో వారంలో ఒక్కసారైనా బెండకాయలను వండుతుంటారు. తినడానికి రుచికరంగా ఉండే బెండకాయ ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు కలిగిస్తుందన్న సంగతి మీకు తెలుసా.. ఆ నిజాలు తెలిస్తే ఇకపై బెండకాయే మీ ఫేవరేట్ వెజిటేబుల్ కావడం ఖాయం. మన శరీరానికి కావాల్సిన ఎన్నో పోషకాలు బెండకాయలో ఉన్నాయి. విటమిన్ ఎ, విటమిన్ బి, విటమిన్ సి, విటమిన్ కె1 తో పాటు ఫైబర్, పొటాషియం, అయోడిన్ మరియు మెగ్నీషియం వంటి ఖనిజాలు ఉన్నాయి. వాటితో పాటు ఫినోలిక్ సమ్మేళనాలు, ఫ్లేవనాయిడ్లు ఉన్నాయి. అంతేకాదు బెండకాయలో కేలరీలు, కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. రక్తం గడ్డ కట్టడాన్ని బెండకాయలు నివారిస్తాయి. వీటిని తినడం వలన శరీరంలో ఉన్న చెడు బ్యాక్టీరియా తగ్గి.. మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. అదే విధంగా కొలెస్ట్రాల్ లెవల్స్ కూడా కంట్రోల్ అవుతాయి. దీని వలన గుండె సంబంధిత సమస్యలకు దూరంగా ఉండొచ్చు. బెండకాయలను తింటే బాడీలో షుగర్ లెవల్స్ సైతం కంట్రోల్ అవుతాయి. ఇందులో ఉండే యాంటీ డయాబెటిక్ లక్షణాలు కార్బోహైడ్రేట్ లను జీవక్రియ ఎంజైమ్ ల పరిమాణాన్ని తగ్గించి.. ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచడానికి దోహదపడుతుందని తెలుస్తోంది. అంతేకాకుండా బెండకాయలను తినడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీని వలన వ్యాధి కారక క్రిములు, ఇన్ ఫెక్షన్లతో పోరాడే శక్తి లభిస్తుంది. చర్మ సమస్యలు నివారణ కావడంతో పాటు కంటి చూపు మెరుగుపడుతుంది.

## నెల రోజులపాటు అన్నం తినకపోతే..?

బరువు తగ్గడానికి ప్రజలు చాలా కష్టపడతారు. ఆహార నియంత్రణ కూడా చాలా ముఖ్యం. బరువు తగ్గాలనుకునే వారు నెల రోజులు అన్నాన్ని వదిలేస్తే.. మరికొద్ది రోజుల్లో తేడా మీకే తెలుస్తుంది. బియ్యం వేగంగా కేలరీలను పెంచుతుంది.. జీవక్రియను నెమ్మదిస్తుంది. ఇది పొట్ట కొవ్వు, ఊబకాయాన్ని పెంచుతుంది. మీరు బరువు తగ్గాలనుకుంటే ఒక నెలపాటు అన్నం మానేయండి. మనం ఎక్కువ కార్బోహైడ్రేట్లను తీసుకున్నప్పుడు వాటిని జీర్ణం చేయడానికి మనకు ఎక్కువ చక్కెర అవసరం. అప్పుడు మన శరీరంలో చక్కెర స్థాయి పెరుగుతుంది. శరీరంలో షుగర్ లెవెల్ పెరిగితే మధుమేహం సమస్య తీవ్రమవుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు సమస్య పెరుగుతుంది. అలాగే థైరాయిడ్, పీసీఓడీ బాధితులకు కూడా ఇది మంచిది కాదు. ఏదైనా వ్యాధితో బాధపడేవారు



శరీరంలో చక్కెర స్థాయిని నియంత్రించడానికి అన్నం తక్కువగా తినాలి. షుగర్ లెవల్స్ అదుపులో ఉంచుకోవాలి. అన్నం తినడం వల్ల బద్ధకం పెరుగుతుంది. తరచుగా నిద్ర వస్తుంది. దీనివల్ల పనిపై ఆసక్తి ఉండదు. కానీ, అన్నం తినడం మానేస్తే శరీరం మునుపటి కంటే చురుగ్గా మారుతుంది. సోమరితనం తగ్గుతుంది. కూర్చున్న, నిలబడినా నిద్ర మత్తు ఉండదు. మీరు ఇంతకు ముందెన్నడూ అనుభవించని అనేక మార్పులను మీరు గమనిస్తారు. శరీరం బరువు తగ్గినట్లు అనిపిస్తుంది. దీంతో మీ మెదడు మరింత చురుకుగా ఉండటం వల్ల మీరు వేగంగా పని చేస్తారు. బియ్యంలో లభించే కార్బోహైడ్రేట్లు మన శరీరానికి శక్తినివ్వడానికి అవసరం. దాన్ని పక్కన పెడితే మనల్ని బలహీనపరుస్తుంది. దీనివల్ల కండరాలు బలహీనపడతాయి. శరీరంలో పోషకాలు, ఖనిజాల లోపం సంభవించవచ్చు. శరీరంలోని కొవ్వును తగ్గించడమే లక్ష్యం కావాలి. కండరాలను బలహీనపరచవద్దు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# దిగొస్తున్న బంగారం ధర..



గతకొద్ది రోజులుగా బంగారం, వెండి ధరలు క్రమేణా దిగొస్తున్నాయి. దేశ, విదేశీ మార్కెట్లలో మదుపరులు ఎదుర్కొన్న ప్రతికూల పరిస్థితులు ఒక్కొక్కటిగా సర్దుకుంటుండటం.. ఈ విలువైన మెటల్స్ మార్కెట్లను తిరోగమనం దిశగా నడిపిస్తున్నది. ఈ క్రమంలోనే శుక్రవారం తులం పసిడి ధర మరో రూ.930 క్షీణించింది. దీంతో న్యూఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాముల విలువ రూ.97,670కి పరిమితమైంది. ఈ మేరకు అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలిపింది. వరుసగా గత 6 రోజుల్లో ధర రూ.3,040 కోల్పోవడం గమనార్హం. కాగా, ఇరాన్‌ఇజ్రాయెల్ దాడులు, ప్రతిదాడులతో దద్దరిల్లిన మిడిల్ ఈస్ట్ దేశాల్లో ఇప్పుడు కొంత ప్రశాంత వాతావరణం నెలకొనడం.. గోల్డ్, సిల్వర్ మార్కెట్ల పరుగులకు బ్రేక్ పడ్డట్టైందని మార్కెట్ వర్గాలు తాజా సరళిని విశ్లేషిస్తున్నాయి. అమెరికాచైనా మధ్య వాణిజ్య ఒప్పందం వార్తలూ మార్కెట్ సమీకరణాల్ని మార్చేశాయి.

హైదరాబాద్‌లో.. :హైదరాబాద్‌లోనూ బంగారం ధరలు పడిపోతున్నాయి. తులం 24 క్యారెట్ రేటు రూ.930 తగ్గి శుక్రవారం రూ.98,020గా ఉన్నది. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) 10 గ్రాముల ధర రూ.850 పడిపోయి రూ.89,850 వద్ద స్థిరపడిరది. గత 6 రోజుల్లో 24 క్యారెట్ ధర రూ.2,730, 22 క్యారెట్ రేటు రూ.2,500 తగ్గిందని మార్కెట్ లెక్కలు తేటతెల్లం చేస్తున్నాయి. అయితే భౌగోళిక, రాజకీయ అనిశ్చిత పరిస్థితుల నడుమ ఇన్నాళ్లూ మదుపరులు తమ పెట్టుబడులను సురక్షిత పెట్టుబడి సాధనాలైన గోల్డ్, సిల్వర్ వైపునకు తీసుకెళ్లారని.. కానీ ఇప్పుడు ఉద్రిక్తకర పరిస్థితులు చక్కబడుతుండటంతో తిరిగి ఇన్వెస్ట్‌మెంట్లను స్టాక్ మార్కెట్ల దిశగా పంపిస్తున్నారని ట్రేడ్ ఎక్స్‌పర్ట్స్ చెప్తున్నారు. అందువల్లే ధరల్లో ఈ మార్పు అని పేర్కొంటున్నారు. కొనుగోలుదారులు సైతం ధరలు ఇంకా పడిపోతాయేమోనని ఎదురుచూస్తున్నారని, దాంతో అమ్మకాలు అంతంతమాత్రంగానే ఉన్నాయని జ్యుయెల్లర్స్ అంటున్నారు. ఇక ఆషాఢ మాసం సెంటిమెంట్ కూడా మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నట్టు పేర్కొంటున్నారు.

వెండి ధరలూ.. : బంగారంతోపాటు వెండి ధరలూ భారీగానే క్షీణిస్తున్నాయి. కిలో ధర శుక్రవారం ఢల్లీిలో రూ.100 తగ్గి రూ.1,03,000 వద్ద నిలిచింది. వరుసగా 5 రోజుల్లో రూ.5,200 దిగజారింది. సాధారణ కస్టమర్లతోపాటు పారిశ్రామిక, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ పడిపోయిందని వర్తకులు చెప్తున్నారు. ఇక గ్లోబల్ మార్కెట్ విషయానికొస్తే.. ఈ ఒక్కరోజే ఔన్స్ గోల్డ్ 43.45 డాలర్లు లేదా 1.31 శాతం క్షీణించి 3,284.40 డాలర్లకు దిగింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వడ్డీరేట్లను తగ్గించాలని చెప్తున్నా.. ప్రస్తుత పరిస్థితులు అందుకు అనుకూలంగా లేవని, ఇంకొన్ని రోజులు వేచిచూసే ధోరణినే అవలంభిస్తామని ఫెడ్ రిజర్వ్ చైర్మన్ జెరోమీ పావెల్ స్పష్టం చేస్తున్నారు. దీంతో ఇప్పట్లో వడ్డీరేట్ల కోతలకు ఛాన్స్ లేదన్న వార్తలు వస్తున్నాయి. ఇవి కూడా మార్కెట్‌లో గోల్డ్ రేట్లకు కళ్లెం వేస్తున్నాయని అంటున్నారు.

# బంగారం ఈటీఎఫ్‌ల్లో యూలిప్స్ పెట్టుబడులు

**ఐఆర్‌డీఏఐ అనుమతి కోరిన బీమా సంస్థలు**




పసిడి ధరల జోరు జీవిత బీమా సంస్థలను విశేషంగా ఆకర్షిస్తోంది. బంగారం ధర గత పాతికేళ్లలో ఏకంగా 20 రెట్లు పెరిగింది. గత ఏడాది కాలంగా చూసినా బంగారం ఈక్విటీ ట్రేడెడ్ ఫండ్స్‌ల్లోనూ మదుపరులు సగటున 30 శాతం రాబడులు కళ్లజూశారు. దీంతో తమ యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ పథకాల (యూలిప్స్) పెట్టుబడుల్లో కనీసం 3 నుంచి 5 శాతమైనా గోల్డ్ ఈటీఎఫ్‌ల్లో పెట్టుబడి పెట్టేందుకు అనుమతించాలని భారతీయ బీమా నియంత్రణ, అభివృద్ధి మండలి (ఐఆర్‌డీఏఐ)ను కోరాయి.

ఎందుకంటే? : బీమా కంపెనీలు ప్రస్తుతం నేరుగా పసిడిలోగానీ, గోల్డ్ ఈటీఎఫల్లోగానీ మదుపు చేసేందుకు అనుమతి లేదు. యూలిప్స్ ద్వారా సమీకరించిన నిధులను ఈ సంస్థలు ఈక్విటీ, రుణ పత్రాలు, లిక్విడ్ డెట్ ఫండ్స్, లేదా బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్లలో మాత్రమే పెట్టుబడులుగా పెడుతున్నాయి. గత ఏడాది కాలంలో ఈ పెట్టుబడులపై సగటున 5 నుంచి 8 శాతానికి మించి రాబడులు రాలేదు. ఇదే సమయంలో బులియన్ మార్కెట్ మాత్రం సగటున 30 శాతం వరకు రాబడులు ఇచ్చింది. దీంతో కనీసం పెట్టుబడుల వివిధీకరణ (డైవర్సిఫికేషన్) కోసమైనా గోల్డ్ ఈటీఎఫల్లో పెట్టుబడులను అనుమతించాలని బీమా కంపెనీలు ఐఆర్‌డీఏఐను కోరుతున్నాయి. కాగా బీమా నియంత్రణ మండలి త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకుంటుందని భావిస్తున్నారు.

ZARMED UNIVERSITY 2022 Uzbekistan | Apollo MedSkills The Academic Partner

# ఉజ్బెకిస్థాన్ జార్మెడ్ విశ్వవిద్యాలయంతో అపోలో మెడ్‌స్కిల్స్ జట్టు

అపోలో హాస్పిటల్స్ గ్రూప్‌నకు చెందిన అపోలో మెడ్‌స్కిల్స్ లిమిటెడ్.. ఉజ్బెకిస్థాన్‌కు చెందిన జార్మెడ్ విశ్వవిద్యాలయంతో జట్టు కట్టింది. ఒప్పందంలో భాగంగా భారతీయ విద్యార్థులకు 202526 విద్యా సంవత్సరం నుంచి 'జాప్ ఎంబీబీఎస్ ప్రోగ్రామ్' ద్వారా వైద్య విద్యను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు అపోలో మెడ్‌స్కిల్స్ సీఈఓ శ్రీనివాస్ రావు పులిజాల తెలిపారు. విదేశాల్లో వైద్య విద్యను అభ్యసిస్తున్న భారతీయ విద్యార్థులు భాషాపరంగా పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకుని వీరి కోసం ప్రత్యేకంగా ఆంగ్ల మాధ్యమంలో అనుభవజ్ఞులైన భారతీయ అధ్యాపక బృందంతో విద్యను బోధించనున్నట్లు ఆయన చెప్పారు. ఉజ్బెకిస్థాన్‌లో జార్మెడ్ విశ్వవిద్యాలయానికి చెందిన రెండు క్యాంప్‌సలైన సమర్‌ఖండ్, బుఖారాల్లో ఎంబీబీఎస్ కోర్సు అందుబాటులో ఉంటుందని శ్రీనివాస్ తెలిపారు. అయితే జార్మెడ్ విశ్వవిద్యాలయంలో చేరాలనుకునే విద్యార్థులు నీట్ పరీక్షలో ఉత్తీర్ణులు కావాల్సి ఉంటుందన్నారు. జాతీయ మెడికల్ కౌన్సిల్ (ఎన్‌ఎంసీ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ ఎంబీబీఎస్ కోర్సును అపోలో మెడ్‌స్కిల్స్ డిజైన్ చేసిందని ఆయన వివరించారు. ఐదేళ్ల అకాడమిక్ కరిక్యులమ్‌తో పాటు ఒక సంవత్సరం హాస్పిటల్ అప్రెంటిషిపను అందించనున్నట్లు ఆయన చెప్పారు. విదేశాల్లో వైద్య విద్యను అభ్యసించిన విద్యార్థులు భారత్‌లో ప్రాక్టీస్ చేసేందుకు ఎఫ్‌ఎంజీఈ/నెక్స్ట్ పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాల్సి ఉంటుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని తొలి ఏడాది నుంచే ఇందుకు సంబంధించి సమగ్ర శిక్షణను అందించనున్నట్లు ఆయన చెప్పారు. ఆరేళ్ల ఎంబీబీఎస్ కోర్సు ఫీజు మొత్తం రూ.32 లక్షల వరకు ఉండనుందని శ్రీనివాస్ తెలిపారు.

## కెనరా బ్యాంక్ రూ.2,283.41 కోట్ల డివిడెండ్‌ను అందించింది

కెనరా బ్యాంక్.. 202425 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి రూ.2,283.41 కోట్ల డివిడెండ్‌ను అందించింది. 202425 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి రూ.2,283.41 కోట్ల డివిడెండ్‌ను అందించింది. శుక్రవారం నాడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఈ డివిడెండ్ చెక్‌ను కెనరా బ్యాంక్ ఎండీ, సీఈఓ కే సత్యనారాయణ రాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు హర్‌దీప్ సింగ్ అహ్లూవాలియా, భవేంద్ర కుమార్, ఎస్‌కే మజుందార్ పాల్గొన్నారు.

## భెల్‌కు అదానీ పవర్ రూ.6,500 కోట్ల భారీ ఆర్డర్

ప్రభుత్వ రంగంలోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (భెల్)కు అదానీ గ్రూప్ నుంచి రూ.6,500 కోట్ల విలువైన భారీ ఆర్డర్ లభించింది. ఈ ఆర్డర్ కింద అదానీ పవర్ లిమిటెడ్ (ఏపీఎల్) ఏర్పాటు చేసే థర్మల్ విద్యుత్ కేంద్రానికి భెల్ కీలక యంత్ర పరికరాలు సరఫరా చేయడంతో పాటు పర్యవేక్షణ సేవలు అందిస్తుంది. ఆర్డర్‌లో భాగంగా ఒక్కోటి 800 మెగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యం కలిగిన ఆరు యూనిట్లను ఏర్పాటు చేస్తుంది. భెల్‌కు ఒక దేశీయ కంపెనీ నుంచి ఇటీవల ఇంత పెద్ద ఆర్డర్ లభించడం ఇదే మొదటిసారి.




## పోస్టాఫీసుల్లో డిజిటల్ చెల్లింపులు

దేశవ్యాప్తంగా ఉన్న పోస్టాఫీసుల్లోనూ డిజిటల్ చెల్లింపులు జరిపేందుకు వీలుపడనున్నది. ఆగస్టు నుంచి ఈ నూతన సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి కృతనిశ్చయంతో ఉన్న పోస్టాఫీస్.. ఇందుకోసం ప్రత్యేక ఐటీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురాబోతున్నది. పోస్టాఫీసు ఖాతాలు యుపీఐ వ్యవస్థతో అనుసంధానం చేయకపోవడంతో అవి డిజిటల్ చెల్లింపులను అంగీకరించలేకపోతున్నాయి. నూతన అప్లికేషన్‌తో కొత్త ఐటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సదుపాయాలు అందుబాటులోకి తీసుకొస్తుండటం ఇక నుంచి క్యూఆర్ కోడ్‌తో చెల్లింపులు జరపడానికి వీలు పడనున్నదని పోస్టాఫీస్ వర్గాలు వెల్లడిరచాయి.

# టోల్ ఛార్జీలను తగ్గించుకోండిలా..!

హైవే డ్రైవర్లకు కొనసాగుతున్న ఒత్తిడి తగ్గబోతోంది. భారత జాతీయ రహదారుల అథారిటీ తమ 'రాజ్‌మార్గ్‌యాత్ర' యాప్‌లో కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ఫీచర్ రెండు గమ్యస్థానాల మధ్య అతి తక్కువ టోల్ ఛార్జీలతో కూడిన హైవే మార్గాన్ని గుర్తించడంలో ప్రయాణికులకు సహాయపడుతుంది. ఈ ఫీచర్ భారత జాతీయ రహదారుల అథారిటీను జులై 2025 నుంచి పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుందని ఎన్‌హెచ్‌ఏఐ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. 2023లో ప్రారంభమైన రాజ్‌మార్గ్ యాత్ర యాప్, భారతీయ జాతీయ రహదారులపై లభ్యమయ్యే సౌకర్యాల గురించి వినియోగదారులకు సమాచారం అందిస్తుంది. ఇప్పుడు, ఈ యాప్ రెండు ప్రదేశాల మధ్య వివిధ మార్గాల్లో విధించే టోల్ ఛార్జీల వివరాలను కూడా ప్రియాణికులకు తెలియజేయనుంది. అంతేకాదు రెండు ప్రాంతాల మధ్య అత్యల్ప టోల్ ఛార్జీలు ఉన్న రహదారులను కూడా




తెలియజేస్తుంది. ఇండియన్ హైవే మేనేజ్‌మెంట్ కంపెనీ (ఐహెచ్‌ఎంసీఎల్) ఎఫిషియంట్ ట్రాన్స్‌పోర్టేషన్ సిస్టమ్ చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్ అమృత్ సింగ్ మాట్లాడుతూ ఈ ఫీచర్‌ను ఎలా వినియోగించుకోవాలని వివరించారు. ఉదాహరణకు, ఢల్లీినుండి లక్నోకు ప్రయాణించడానికి మూడు వేర్వేరు మార్గాలు ఉంటే.. వాటిలో అతి తక్కువ టోల్ చార్జీలు కలిని మార్గాన్ని ఈ యాప్ ప్రయాణీకులకు చూయిస్తుందని ఆయన తెలిపారు. ప్రయాణీకులు యమునా ఎక్స్‌ప్రెస్‌వే, ఘజియాబాద్-అలీగఢ్-కాన్పూర్ మార్గం లేదా మొరాదాబాద్-బరేలీ-సీతాపూర్ మార్గం ద్వారా ప్రయాణించవచ్చని సింగ్ పేర్కొన్నారు. ఈ యాప్ రెండు నగరాల మధ్య అత్యల్ప టోల్ ఛార్జీలు ఉన్న మార్గాన్ని గుర్తిస్తుందని ఆయన తెలిపారు.

# గ్యాంగ్ రేప్ ఘటనపై వైద్య నివేదికలో షాకింగ్ నిజాలు!

- కోల్‌కతా లా కాలేజీలో విద్యార్థినిపై సామూహిక అత్యాచారం
- పెళ్లి ప్రతిపాదనను తిరస్కరించడమే కారణమని పోలీసుల నిర్ధారణ
- బాధితురాలి శరీరంపై తీవ్ర గాయాలు, పంటిగాట్లు ఉన్నట్టు వైద్య నివేదిక
- ప్రధాన నిందితుడు టీఎంసీ విద్యార్థి విభాగం నేత మోనోజిత్ మిశ్రా
- సెక్యూరిటీ గార్డుతో పాటు మొత్తం నలుగురిని అరెస్టు చేసిన పోలీసులు



పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో న్యాయ విద్యార్థినిపై జరిగిన సామూహిక అత్యాచార ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. పెళ్లి ప్రతిపాదనను తిరస్కరించిందనే కక్షతోనే ప్రధాన నిందితుడు, అధికార టీఎంసీ విద్యార్థి విభాగం నేత ఈ దారుణానికి ఒడిగట్టినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ కేసులో ఇప్పటికే ప్రధాన నిందితుడితో పాటు మరో ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. బాధిత విద్యార్థినికి నిర్వహించిన వైద్య పరీక్షల్లో ఒళ్లు గగుర్పొడిచే వాస్తవాలు వెలుగుచూశాయి. ఆమెపై సామూహిక అత్యాచారం జరిగినట్లు వైద్యులు ధ్రువీకరించారు. నిందితులు అత్యంత పాశవికంగా ప్రవర్తించినట్లు రిపోర్టులో తేలింది. ''బాధితురాలి మెడ, ఛాతీ భాగాలపై పదునైన పంటి గాట్లు ఉన్నాయి. గోళ్లతో రక్కిన ఆనవాళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆమె వ్యక్తిగత అవయవాలను కూడా తీవ్రంగా గాయపరిచారు'' అని ఓ సీనియర్ పోలీసు అధికారి మీడియాకు వివరించారు. ఈ నెల 25న కస్బా ప్రాంతంలోని సౌత్ కోల్‌కతా లా కళాశాలలో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది.

`సెక్యూరిటీ గదిలో బంధించి

పోలీసులు వెల్లడిరచిన వివరాల ప్రకారం కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతున్న బాధితురాలిని నిందితులు సెక్యూరిటీ సిబ్బంది గదిలోకి లాక్కెళ్లి బంధించారు. అనంతరం ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. వారి బారి నుంచి తప్పించుకోవడానికి బాధితురాలు ప్రయత్నించగా, హాకీ స్టిక్‌తో ఆమెపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఈ దారుణాన్ని బయటకు చెబితే, ఆమె తల్లిదండ్రులపై తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపుతామని ప్రధాన నిందితుడు బెదిరించినట్లు బాధితురాలు తన వాంగ్మూలంలో పేర్కొంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు మోనోజిత్ మిశ్రా (31) అదే కళాశాల పూర్వ విద్యార్థి. ప్రస్తుతం న్యాయవాదిగా పనిచేస్తూ, అదే కాలేజీలో ఒప్పంద అధ్యాపకుడిగా కూడా కొనసాగుతున్నాడు. అతనికి తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. టీఎంసీ విద్యార్థి విభాగానికి దక్షిణ కోల్‌కతా జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నాడు. దీంతో ఈ ఘటన రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. ఈ కేసులో మిశ్రాతో పాటు ఇద్దరు సీనియర్ విద్యార్థులను, వారికి సహకరించిన కాలేజీ సెక్యూరిటీ గార్డును కూడా పోలీసులు అరెస్టు చేశారు. దీంతో ఈ కేసులో అరెస్టయిన వారి సంఖ్య నాలుగుకు చేరింది. ఘటనపై దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది.



## ప్రధాని మోదీకి ధర్మ చక్రవర్తి బిరుదు ప్రదానం

జైన సన్యాసి ఆచార్య శ్రీ 108 విద్యానంద జీ మహారాజ్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ''ధర్మ చక్రవర్తి'' బిరుదు ప్రదానం చేశారు. ఈ గౌరవాన్ని ప్రధానమంత్రి మోదీ స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ''నేను దీనికి తగినవాడిని కాదని నేను భావిస్తున్నాను. కానీ సాధువుల నుండి మనం ఏది స్వీకరించినా దానిని ప్రసాదంగా స్వీకరిస్తాం అనేది మన సంస్కృతి. కాబట్టి, నేను ఈ ప్రసాదాన్ని వినయంగా స్వీకరించి మా భారతికి అంకితం చేస్తున్నాను.'' అని అన్నారు. ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహారాజ్ కు ఏడాది పొడవునా నిర్వహించే జాతీయ నివాళికి ఈ శతాబ్ది ఉత్సవాలు నాంది పలుకుతాయి. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, ఢల్లీిలోని భగవాన్ మహావీర్ అహింసా భారతి ట్రస్ట్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు గౌరవనీయ జైన నాయకుడి ఆధ్యాత్మిక, పండిత వారసత్వాన్ని స్మరించుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఆచార్య విద్యానంద్ జీ జూన్ 28, 1987న 'ఆచార్య' బిరుదును పొందారని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ''ఇది కేవలం గౌరవం కాదు, జైన సంస్కృతిని సంయమనం, కరుణతో అనుసంధానించే పవిత్ర ధార'' అని మోదీ అన్నారు. ఈ వేడుకలను క్రమశిక్షణ, సన్యాసి జీవితాన్ని గుర్తుచేసే వేడుకలుగా అభివర్ణిస్తూ, ప్రధానమంత్రి ఆచార్యకు తన నివాళులర్పించారు. శత జయంతి నివాళిలో భాగంగా ప్రధానమంత్రి మోదీ, కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహారాజ్ గౌరవార్థం స్మారక పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు. అంతకుముందు రోజు ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి షెకావత్ ''ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహారాజ్ జీవితం, వారసత్వం'' అనే ప్రదర్శనను సందర్శించారు.

# పాకిస్థాన్ లో ఆత్మాహుతి దాడి

- ఘటనలో 16 మంది పాక్ సైనికులు దుర్మరణం
- 24 మందికి పైగా గాయాలు, వారిలో పౌరులు కూడా
- పేలుడు ధాటికి రెండు ఇళ్ల పైకప్పులు కూలి ఆరుగురు చిన్నారులకు గాయాలు
- తామే దాడికి పాల్పడినట్టు ప్రకటించిన పాకిస్థానీ తాలిబన్లు




పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో మరోసారి నెత్తురు చిందింది. ఉత్తర వజీరిస్థాన్ జిల్లాలో సైనిక కాన్వాయ్‌ను లక్ష్యంగా చేసుకుని పాకిస్థానీ తాలిబన్లు జరిపిన ఆత్మాహుతి దాడిలో 16 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో పౌరులతో సహా మరో 24 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. శనివారం జరిగిన ఈ సంఘటన దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. స్థానిక ప్రభుత్వ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఒక ఆత్మాహుతి దళ సభ్యుడు పేలుడు పదార్థాలతో నింపిన వాహనాన్ని వేగంగా నడుపుకుంటూ వచ్చి సైనిక కాన్వాయ్‌ను ఢీకొట్టాడు. దీంతో భారీ పేలుడు సంభవించి సైనికులు ప్రయాణిస్తున్న వాహనాలు ధ్వంసమయ్యాయి. పేలుడు తీవ్రతకు సమీపంలోని రెండు ఇళ్ల పైకప్పులు కూలిపోయాయని, ఫలితంగా ఆరుగురు చిన్నారులు గాయపడ్డారని జిల్లాలోని ఒక పోలీస్ అధికారి వెల్లడిరచారు. మొదట మృతుల సంఖ్య 13గా ఉన్నప్పటికీ, ఆ తర్వాత 16కి పెరిగినట్టు అధికారులు ధ్రువీకరించారు. ఈ ఆత్మాహుతి దాడికి తామే బాధ్యత వహిస్తున్నట్టు పాకిస్థానీ తాలిబన్‌కు చెందిన హఫీజ్ గుల్ బహదూర్ గ్రూప్ ప్రకటించుకుంది. ఒక ఆత్మాహుతి దళ సభ్యుడు పేలుడు పదార్థాలతో నింపిన వాహనాన్ని వేగంగా నడుపుకుంటూ వచ్చి సైనిక కాన్వాయ్‌ను ఢీకొట్టాడు. దీంతో భారీ పేలుడు సంభవించి సైనికులు ప్రయాణిస్తున్న వాహనాలు ధ్వంసమయ్యాయి. 2021లో ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్లు తిరిగి అధికారం చేపట్టినప్పటి నుంచి పాక్ సరిహద్దు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు గణనీయంగా పెరిగాయి. తమ భూభాగం నుంచి ఉగ్రవాదులు దాడులకు పాల్పడుతున్నారని పాకిస్థాన్ పదేపదే ఆఫ్ఘనిస్థాన్‌పై ఆరోపణలు చేస్తోంది. అయితే, ఈ ఆరోపణలను కాబూల్‌లోని తాలిబన్ ప్రభుత్వం ఖండిస్తూ వస్తోంది. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వా, బలూచిస్థాన్ ప్రావిన్సులలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాయుధ గ్రూపులు జరిపిన దాడుల్లో సుమారు 290 మంది మరణించారని, వీరిలో అత్యధికులు భద్రతా సిబ్బందేనని ఏఎఫ్‌పీ వార్తా సంస్థ గణాంకాలు చెబుతున్నాయి.

